ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts

సంపుటి - 02 సంచిక -40 పేజీలు - 08 వెల - 06/-
గురువారం 22 మే 2025

# అగ్రనేత ఎన్ కౌంటర్

**ఛత్తీస్‌గఢ్ నారాయణపూర్‌లో భీకర ఎదురుకాల్పులు**

**మొత్తం 27 మంది మావోయిస్టులు హతం**



ఎన్‌కౌంటర్ లో చనిపోయింది నంబాల కేశవరావే...

కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటన

మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు (బసవరాజు) మృతి

కేశవరావుపై రూ.1.5 కోట్ల రివార్డు

నక్సలిజం నిర్మూలనలో మైలురాయి: కేంద్ర హెూంమంత్రి అమిత్ షా

2026 మార్చి కల్లా నక్సలిజం నిర్మూలన లక్ష్యం: కేంద్రం

2లో

# విశాఖలో యోగా డే

**ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్పవరం యోగా: సీఎం చంద్రబాబు**

**జూన్ 21న వరల్డ్ యోగా డే, హాజరవుతున్న ప్రధాని మోదీ**

**విశాఖ ఆర్కే బీచ్ లో 5 లక్షల మందితో కార్యక్రమం**

**యోగాంధ్ర వెబ్ సైట్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు**



అమరావతి,**మే 21:-(రిపబ్లిక్ న్యూస్)** ప్రపంచానికి భారతదేశం అందిస్తున్న గొప్ప వరం యోగా అని, యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధాని నరేంద్రమోదీకే దక్కుతుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21న విశాఖలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరవుతారని చెప్పారు. నేటి నుంచి నెలరోజుల పాటు యోగాంధ్ర-2025 నిర్వహిస్తామన్నారు. జూన్ 21న ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకూ 5 లక్షలమందితో కార్యక్రమం జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా యోగాంధ్ర వెబ్ సైట్ ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఘనతే మోదీదే యోగా అనేది మన దేశానికి వారసత్వంగా వస్తోంది. భారతీయ జీవన విధానంలో ఒక భాగం. దీనికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చింది ప్రధాని మోదీయే. ఒకప్పుడు ప్రపంచంలో ఎక్కడెక్కడి నుంచో వచ్చి మన దేశంలో చదువుకునేవారు. రానురాను విదేశీ దాడులతో అంతా కనుమరుగైంది. మళ్లీ ఇప్పుడు యోగా విలువ ప్రపంచానికి తెలిసేలా ప్రధాని మోదీ చేశారు. 2014 డిసెంబర్ లో యునైటెడ్ నేషనన్ జనరల్ అసెంబ్లీ ఆమోదించి ప్రపంచమంతా యోగా దినోత్సవం జరపాలని నిర్ణయించింది. యోగా అనేది ఒక ప్రాంతానికో, ఒక మతానికో సంబంధించినది కాదు. మనిషి జీవితంలో మెరుగైన జీవన ప్రమాణాలకు నాంది యోగా. నేటి ఆధునిక యుగంలో అందరూ పరుగులు పెడుతున్నారు. టెక్నాలజీతో ఒత్తిడికి గురవుతున్నారు. ప్రతి దానికీ టెన్షన్ పడుతున్నారు. లైఫ్ మెకానికల్ గా మారుతోంది. వీటన్నంటిని నుంచి ఉపశమనం రావాలంటే యోగా ఒక్కటే మార్గం.

మిగతా 2లో



## కేంద్రంపై కోర్టుకెక్కిన తమిళనాడు

ఎన్ఈపీని అమలు చేయడంలేదని నిధులు ఆపేసిందని ఆరోపణ

రాష్ట్రానికి రూ.2,151 కోట్లు విడుదల చేసేలా ఆదేశించాలని సుప్రీంలో పిటిషన్

త్రిభాషా సూత్రాన్ని వ్యతిరేకిస్తున్న తమిళనాడు సీఎం స్టాలిన్

2లో

## కుంకీ ఏనుగులు వచ్చేశాయి



**పవన్ కల్యాణ్ కు కర్నాటక సిఎం పత్రాలు అందజేత**



- బెంగుళూరులో అప్పగింతల కార్యక్రమం
- తొలి విడతగా అయిదు కుంకీలు స్వీకరణ
- కర్నాటక ప్రభుత్వానికి థ్యాంక్స్ చెప్పిన పవన్ కల్యాణ్

బెంగళూరు: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృషి ఫలించింది.. రాష్ట్రంలో పంటపొలాల్ని నాశనం చేస్తున్న అడవి ఏనుగులను నియంత్రించేందుకు, ఊళ్లపై పడి ప్రజలను భయాందోళనకు గురిచేస్తూ.. ఎంతో మంది రైతుల, ప్రజల ప్రాణాలు తీసిన ఏనుగులను కట్టడి చేసేందుకు కర్నాటక నుంచి కుంకీ ఏనుగులను రప్పించే ప్రయత్నంలో ఆయన విజయం సాధించారు.మిగతాది 2లో....

## అమ్మవారికి సారె

**సమర్పించిన చంద్రబాబు దంపతులు**

ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరలో పాల్గొన్న చంద్రబాబు దంపతులు



2లో

## ప్రజా సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకే

**కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడంపై కేటీఆర్ స్పందన**

కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంలో కేసీఆర్ కు నోటీసులు

కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై నాటకాలాడుతున్నాయని ధ్వజం



హైదరాబాద్,**మే 21:-(రిపబ్లిక్ న్యూస్)** కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలి, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. ఇది కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి ఆడుతున్న రాజకీయ నాటకమని సంచలన ఆరోపణలు చేశారుమిగతాది 2లో...

## రక్తమోడిన రహదారులు

- కర్నాటకలో అదుపు తప్పిప్రైవేట్ ట్రావెల్స్ బస్సునుఢీకొన్న కారు
- గద్వాలకుచెందిన ఐదుగురు మృతి
- మృతుల్లో నలుగురు ఒకేకుటుంబానికి చెందిన వారు
- హయత్‌నగర్ సమీపంలోడిసిఎంను ఢీకొన్న కారు

2లో



## రాష్ట్రంలో అరాచక పాలన

**రేషన్ డోర్ డెలిరీ ఆపేయడమేమిటి -ఎంపి మిథున్ రెడ్డి ఆగ్రహం**



అనంతపురం,**మే 21:-(రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతోందని,. భయపెట్టి పాలన చేయాలనుకోవడం మూర్ఖత్వం అని వైకాపా సీనియర్ నేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రె అన్నారు.. ఇంటింటికీ రేషన్ సరఫరా వాహనాలు రద్దు చేయడం సరికాదని హితవుచెప్పారు.. ఉమ్మడి అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్‌ల సమావేశంలో మిగతా 2లో

## ట్రంప్ ఒత్తిడికి తలొగ్గిన మోడీ

పాక్‌పై ప్రతీకారం తీర్చుకోవడంలో విఫలం

రాజీవ్ వర్ధంతి కార్యక్రమంలో సిఎం రేవంత్



2లో

# అగ్రనేత ఎన్ కౌంటర్

**ఎన్‌కౌంటర్ లో చనిపోయింది నంబాల కేశవరావే...**

**కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటన**

**మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు (బసవరాజు) మృతి**

**కేశవరావుపై రూ.1.5 కోట్ల రివార్డు**

**నక్సలిజం నిర్మూలనలో మైలురాయి: కేంద్ర హెూంమంత్రి అమిత్ షా**

**2026 మార్చి కల్లా నక్సలిజం నిర్మూలన లక్ష్యం: కేంద్రం**





నారాయణపూర్ ,**మే 21:-(రిపబ్లిక్ న్యూస్)**
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర ఎదురుకాల్పుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. ఈ కీలక పరిణామంపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. బుధవారం ఉదయం జరిగిన ఈ ఆపరేషన్‌లో మొత్తం 27 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు, వారిలో బసవరాజు కూడా ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారని ఆయన తెలిపారు. బసవరాజు తలపై రూ.1.5 కోట్ల భారీ రివార్డు ఉందని అధికారులు వెల్లడించారు. ఎన్ కౌంటర్ మృతుల్లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు ఉన్నాడని ఉదయం నుంచి ఇప్పటివరకు అనే కథనాలు వచ్చినప్పటికీ, అమిత్ షా చేసిన తాజా ప్రకటనతో ఆయన మృతి విషయం నిర్ధారణ అయింది.

**నక్సలిజం నిర్మూలనలో కీలక విజయం: అమిత్ షా**
ఈ ఘటనపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా స్పందిస్తూ, "నక్సలిజం నిర్మూలన దిశగా సాగుతున్న పోరాటంలో ఇదొక మైలురాయి లాంటి విజయం. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27 మంది మావోయిస్టులు హతమయ్యారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా భావించే నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు కూడా ఉన్నారు" అని పేర్కొన్నారు.గత మూడు దశాబ్దాలుగా నక్సలిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో, పార్టీ ప్రధాన కార్యదర్శి స్థాయి నేత మరణించడం ఇదే మొదటిసారని అమిత్ షా తెలిపారు. భద్రతా దళాల సాహసోపేత చర్యలను ఆయన అభినందించారు. "ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో కలిపి 54 మంది నక్సలైట్లు అరెస్టు కాగా, 84 మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు మోదీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది" అని అమిత్ షా తన ఎక్స్ పోస్టులో వివరించారు.

# అమ్మవారికి సారె సమర్పించిన చంద్రబాబు దంపతులు

## ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరలో పాల్గొన్న చంద్రబాబు దంపతులు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటిస్తున్నారు. తన భార్య నారా భువనేశ్వరితో కలిసి ఆయన ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం దంపతులకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వీరు అమ్మవారి విశ్వరూప దర్శనం చేసుకున్నారు. అమ్మవారికి సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కేంద్రంపై కోర్టుకెక్కిన తమిళనాడు

## ఎన్‌ఈపీని అమలు చేయడంలేదని నిధులు ఆపేసిందని ఆరోపణ

**మే 21:-(రిపబ్లిక్ న్యూస్)**
జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ) అమలు చేయడం లేదన్న కారణంతో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తమ రాష్ట్రానికి రావాల్సిన రూ.2,151 కోట్ల నిధులను నిలిపివేసిందని ఆరోపిస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. జాతీయ విద్యా విధానంలో ప్రతిపాదించిన త్రిభాషా సూత్రాన్ని డీఎంకే ప్రభుత్వం వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ సూత్రం ప్రకారం, విద్యార్థులు ఇంగ్లిష్ మరియు ప్రాంతీయ భాషతో పాటు మూడో భాషను కూడా నేర్చుకోవాల్సి ఉంటుంది. అయితే, ఇది దక్షిణాది రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నమని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తూ, ద్విభాషా విధానానికే కట్టుబడి ఉంది. ఈ ఆరోపణలను తోసిపుచ్చుతూ, భారతీయ భాషల పునరుద్ధరణకే త్రిభాషా సూత్రమని కేంద్రం చెబుతోంది.పాఠశాల విద్య కోసం ఉద్దేశించిన సమగ్ర శిక్ష పథకం అవసరాలకు అనుగుణంగా తమిళనాడు ఉందని గత ఏడాది ఫిబ్రవరి 16న జరిగిన ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు సమావేశంలో కేంద్రం సంతృప్తి వ్యక్తం చేసిందని గుర్తుచేసింది. ఈ పథకం కింద రూ.3,585.99 కోట్ల కేటాయింపు జరిగిందని తెలిపింది. ఇందులో 60:40 నిష్పత్తి ప్రకారం, కేంద్రం వాటా రూ.2,151 కోట్లు గత ఏడాది ఏప్రిల్ 1 నుంచే రాష్ట్రానికి చెల్లించాల్సి ఉందని తెలిపింది.అయితే, ఈ మొత్తంలో ఒక్క వాయిదా కూడా కేంద్రం విడుదల చేయలేదని తమిళనాడు ప్రభుత్వం ఆరోపించింది. "జాతీయ విద్యా విధానం, పీఎం శ్రీ పాఠశాలల పథకాల అమలుతో సమగ్ర శిక్ష నిధుల విడుదలను కేంద్రం ముడిపెట్టడమే నిధులు విడుదల చేయకపోవడానికి స్పష్టమైన కారణం. ఈ రెండు పథకాలు వేర్వేరు" అని రాష్ట్ర ప్రభుత్వం తన పిటిషన్‌లో పేర్కొంది. జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసేలా తమపై ఒత్తిడి తెచ్చేందుకే ఈ చర్యలకు పాల్పడుతోందని ఆరోపించింది. నిధుల నిలిపివేత సహకార సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగించడమే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానంలో జోక్యం చేసుకోవడమేనని డీఎంకే ప్రభుత్వం వాదించింది.

# ప్రజా సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకే

(మొదటి పేజి తరువాయి)
.దిక్కుతోచని స్థితిలోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. గత 17 నెలలుగా పరిపాలనలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల దృష్టిని పక్కదారి పట్టించేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాపాలన కనుమరుగై, కమీషన్ల రాజ్యం నడుస్తోందని విరుచుకుపడ్డారు. "కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే స్వయంగా కమీషన్లు లేనిదే పనులు జరగడం లేదని చెబుతున్నారు. దీనిని బట్టి రాష్ట్రంలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు" అని కేటీఆర్ పేర్కొన్నారు.ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి 8 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనను, నల్గొండలో సుంకిశాల ప్రాజెక్టు కుప్పకూలిన ఉదంతాన్ని ప్రస్తావిస్తూ, ప్రభుత్వం బాధితులకు సహాయం అందించడంలో, ఘటనలపై స్పందించడంలో విఫలమైందని కేటీఆర్ దుయ్యబట్టారు. "కమీషన్ల మీద ఉన్న ఆరాటం, సహాయక చర్యలపై కూడా చూపలేకపోయారు. మృతదేహాలను వెలికితీయడానికి కూడా సాహసం చేయలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది" అంటూ తీవ్ర పదజాలంతో విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్ని నోటీసులు ఇచ్చినా, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు విషయంలో వెనక్కి తగ్గేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. "మీరు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి? తులం బంగారం, నాలుగు వేల రూపాయల పింఛన్ల హామీ ఏమైంది? వీటిపై ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం" అని అన్నారు. చట్టాలపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, ఎప్పటికైనా న్యాయం, ధర్మమే గెలుస్తాయని, నిజాయతీ ఓడిపోదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ నోటీసులు కేవలం చిల్లర ప్రయత్నాలని, దూదిపింజల్లా ఎగిరిపోతాయని కేటీఆర్ తేలిగ్గా కొట్టిపారేశారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని, త్వరలోనే వారిని తిరస్కరించడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

# కుంకీ ఏనుగులు వచ్చేశాయి

(మొదటి పేజి తరువాయి)
బెంగళూరులోని విధాన సౌధాలో నేడు జరిగిన ఒక కార్యక్రమంలో కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, డిప్యూటీ సిఎం డి కె శివకుమార్ లు ఆంధ్రప్రదేశ్‌కు అయిదు కుంకీ ఏనుగుల కు సంబంధించిన పత్రాలను ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కు అందజేశారు.. అలాగే ఆ అయిదు ఏనుగులను కర్ణాటక ప్రభుత్వం తరపున ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్, అటవీ పర్యావరణశాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే అధికారికంగా ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి అప్పగించారు. ఆ ఏనుగులకు రంజని, దేవా, కృష్ణా, అభిమన్యు, మహేంద్రగా నామకరణం చేశారు.
ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ కుంకీ ఏనుగులు ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి, సీఎం సిద్ధరామయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి సాయం అడిగినా కర్ణాటక ప్రభుత్వం ముందుకొస్తోందన్నారు. ఏపీ, కర్ణాటక మధ్య సహకారం ఇలాగే కొనసాగాలని పవన్ ఆకాంక్షించారు. కుంకీ ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఏపీ, కర్ణాటక మధ్య 9 ఒప్పందాలు కుదుర్చుకున్నామన్నారు. పంటపొలాల్ని నాశనం చేస్తున్న అడవి ఏనుగులను నియంత్రించేందుకు కుంకీ ఏనుగులను రంగంలోకి దించుతామన్నారు పవన్

**కుంకీ ఏనుగులు ఏం చేస్తాయ్?**
కుంకీలు పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన ఏనుగులు. ఎక్కడైనా ఏనుగుల గుంపు దాడికి దిగినప్పుడు కుంకీలను రంగంలోకి దింపుతారు. ఏనుగులను తరిమికొట్టడంలో ఇవి కీలక భూమిక పోషిస్తాయి. కొన్నిసార్లు గాయపడిన లేదా చిక్కుకున్న అడవి ఏనుగును రక్షించడానికీ వీటిని ఉపయోగిస్తారు. సాధారణంగా కుంకీ ఏనుగులుగా మగవాటినే ఎంపిక చేసుకుంటారు. ఎందుకంటే ఇవి మాత్రమే ఒంటరిగా సంచరిస్తుంటాయి. వీటిని బంధించి కొన్ని నెలల పాటు శిక్షణ ఇస్తారు. తర్వాత ఆపరేషన్ల కోసం వాడుతుంటారు. ఏనుగుల గుంపును అడవిలోకి తిరిగి పంపించేంత వరకు ఇవి విశ్రమించవు. కొన్నిసార్లు పంట పొలాలపైకి వచ్చిన ఏనుగులతో ఇవి తలపడాల్సి



ఉంటుంది కూడా. అందుకే పోరాడడంలోనూ వీటికి ప్రత్యేక శిక్షణ ఇస్తారు.
కాగా, ఎపిలో ఏనుగుల గుంపులు పంట పొలాలు ధ్వంసం చేయడం, కొన్ని సందర్భాల్లో మనుషులు ప్రాణాలు కోల్పోవడం జరుగుతోంది. ఈ సమస్యల నివారణకు కుంకీ ఏనుగులు అవసరం. కర్ణాటక రాష్ట్ర అటవీ శాఖ నుంచి కుంకీ ఏనుగులు పొందేందుకు పవన్ కళ్యాణ్ కొన్ని నెలల క్రితం బెంగళూరు వెళ్ళి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రులతో సమావేశమై తమ రాష్ట్రంలోని సమస్యను వివరించారు. తమ రాష్ట్రం నుంచి ఆరు కుంకీ ఏనుగులు పంపేందుకు అక్కడి ప్రభుత్వం అంగీకరించింది. వాటిని ఈ రోజు అప్పగించడం విశేషం.

# విశాఖలో యోగా డే

(మొదటి పేజి తరువాయి)
రికార్డు సృష్టించేలా నేటి నుంచి నెలరోజుల పాటు యోగాంధ్ర-2025 నిర్వహిస్తాం. ఫోటోల కోసమో, ఈవెంట్ల కోసమే చేసే కార్యక్రమం కాదు. నెల మొత్తం పలు కార్యక్రమాలు నిర్వహించి యోగాపై ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకురావాలని నిర్ణయించాం. విశాఖ ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు 5 లక్షల మందితో ఉదయం 7 నుంచి 8 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తాం. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్లమందికి తగ్గకుండా కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం. 10 లక్షలమందితో యోగా కోర్సులు చేయించి వారికి సర్టిఫికెట్లు కూడా అందజేయాలని నిర్ణయించాం. సముద్రం పక్కన ఇలాంటి యోగా నిర్వహించడం అరుదైన విషయం. సముద్ర తీరాన, ప్రకృతి ఒడిలో జరిగే ఈ కార్యక్రమం ఎప్పటికీ గుర్తుండిపోతుంది.
జూన్ 21న యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ హాజరవుతున్నందున మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలోని మంత్రుల బృందం దిశానిర్దేశం చేస్తుంది. పలు యూనివర్సిటీలు, పబ్లిక్, ప్రైవేటు సంస్థల్లోని వాలంటీర్లు, మహిళలు, వృద్ధులు, పోలీసులు, ఉద్యోగులు యోగా దినోత్సవంలో భాగస్వాములు కావాలి. అలాంటివారికి ధ్రువపత్రాలు కూడా అందజేస్తాం. పట్టణాలు, నగరాల నుంచి గ్రామస్థాయి వరకూ యోగాభ్యాసన కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రధాని మోదీ ప్రపంచమంతా యోగాను ప్రమోట్ చేస్తున్నప్పుడు మనకూ బాధ్యత ఉంటుంది కదా. ఎలక్ట్రానిక్, ప్రింట్, సోషల్ మీడియా కూడా చొరవ తీసుకుని యోగాను ప్రమోట్ చేయాలి. మంచి కంటెంట్ తో ఆర్టికల్స్ రాయాలి. మంచి వీడియోస్ తయారుచేయాలి. మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగాతో అసోసియేట్ చేసుకుని 2 వేలమంది యోగా శిక్షకులను తయారుచేస్తాం. యోగా ప్రాముఖ్యత తెలిపేలా స్కూల్ సిలబస్ లో పెడతాం.
అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషమే స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యం. మన సమస్యలకు చక్కటి పరిష్కారం యోగా. అందరూ రోజూ ఒక గంట ప్రాణాయామం, ఆసనాలు, మెడిటేషన్ చేయాలి. వీటిని ప్రాక్టీస్ చేస్తే ఒత్తిడి మాయమై పనిని ఎంజాయ్ చేస్తారు. యోగా కోసం ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఈషా, పతంజలి, బ్రహ్మ కుమారీస్ ఇలాంటి అసోసియేషన్లు దేశవ్యాప్తంగా పనిచేస్తున్నాయి. వీరితో నేను ఎన్నో ఏళ్లుగా అసోసియేట్ అవుతున్నారు. అప్పట్లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్, ఈషా సద్గురు వాసుదేవ్ తో ఐఏఎస్ , ఐపీఎస్, మంత్రులకు నేను క్లాసులు పెట్టించాను. బ్రహ్మకుమారీస్ ప్రపంచమంతా యూనిట్లు పెట్టారు... అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఈ మీడియా సమావేశంలో మంత్రి సత్యకుమార్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అరాచక పాలన

**(మొదటి పేజి తరువాయి)**పాల్గొన్న మిథున్‌రెడ్డి.. ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు.. అసలు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో మద్యం కుంభకోణం జరగలేదని స్పష్టం చేశారు.. కట్టుకథలతో మద్యం కుంభకోణం జరిగిందని టీడీపీ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు.. ఇక, వైఎస్ జగన్ ఇచ్చిన సంక్షేమ పథకాలు ఆపడం దారుణమైన విషయం అన్నారు.. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. జగన్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయకుండా.. ప్రజల దృష్టిని మరల్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.. అనంతపురం జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ)కి విదేశీ నిధులు ఆపడం దుర్మార్గం అని ఫైర్ అయ్యారు.. హంద్రీనీవా లైనింగ్ పనులపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని సూచించారు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి.. ఏపీ ప్రభుత్వంపై వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. మంగళవారం రోజు సంచలన వ్యాఖ్యలుచేసిన విషయం విదితమే.. ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతూనే అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు.. ఇప్పుడు ఉన్న అధికారులు అన్యాయమైన పనులు చేస్తే.. రేపు మళ్లీ మన రోజు వస్తుంది.. ఇప్పుడు పేర్లు రాసిపెట్టుకొంది.. రిటైర్డ్ అయినా.. విదేశాలకు పారిపోయినా.. తీసుకొచ్చిన సినిమా చూపిస్తామంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే..

# రక్తమోడిన రహదారులు



గద్వాల **మే 21:-(రిపబ్లిక్ న్యూస్)**
కర్ణాకట రాష్ట్రం విజయపుర జిల్లా మనగూలి సమీపంలో బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదం లో ఐదుగురు మృతి చెందారు. జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల టౌన్ బీసీ కాలనీకి చెందిన ఒకే కుటుంబానికి చెందిన భా స్కర్(40) భార్య పవిత్ర(38) కొడు కు అభిరా మ్(12), కూతురు జ్యోష్ణ(14) మృతి చెందా రు. కారు డ్రైవర్ కూడా ఈ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మరొక బాలుడు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనకు సంబంధించి కుటుంబ సభ్యుల వివరాల మేరకు గద్వాల పట్టణం బీసీ కాలనీకి చెందిన భాస్కర్ కెనరా బ్యాంక్‌లో క్యాషియర్‌గా పని చేస్తున్నారు. కర్ణాటక లోని కుర్తికి కెనరా బ్యాంక్‌లో ప్రస్తుతం వర్క్ చేస్తున్నాడు.ఇటీవలే ఆయన హైదరాబాద్‌కు బదిలీ అయ్యాడు. బుధవారం తెల్లవారుజామున భాస్కర్‌తో పాటు ఆయన భార్య పవిత్ర, కొడుకులు అభిరామ్, ప్ర వీన్, కూతురు జ్యోష్ణతో కలిసి కర్ణాటకలోని మురుడేశ్వర్ దేవాలయానికి దైవ ద ర్శనానికి బయల్దేరారు. తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో కారు అదుపుతప్పి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ఢీకొనడంతో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో భాస్కర్, పవిత్ర, జ్యోష్ణ, అభిరామ్‌తో పాటు కారు డ్రైవర్ శివప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. పదేళ్ల బాలుడు ప్రవీన్ తీవ్ర గాయాలతో బయటపడ్డాడు. ప్రస్తుతం వారి ఇంటి దగ్గర తల్లి ఉషేనమ్మ మాత్రమే ఉన్నది. డెడ్ బా డీలను తీసుకొచ్చేందుకు బంధువులు సంఘటన స్థలానికి తరలివెళ్లారు.అతి వేగంతో కా రు డిసిఎంను ఢీకొట్టడంతో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన బుధవారం ఉదయం హ యత్‌నగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ నాగరాజుగౌడ్ తెలిపిన వివరా ల ప్రకారం%¾%. పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ కుంట్లూర్‌కు చెందిన పిన్నింటి శ్రీనివాస్‌రెడ్డి కు మారుడు చంద్రసేనారెడ్డి (24) డిగ్రీ పూర్తి చేశా డు. చుంచు జంగారెడ్డి కుమారుడు చుంచు వర్షిత్‌రెడ్డి (23) విద్యార్థి, చుంచు శ్రీనివాస్‌రెడ్డి కు మారుడు చుంచు త్రినాథ్‌రెడ్డి (24), ఎలిమినేటి శ్రీనివాస్‌రెడ్డి కుమారుడు పవన్ కళ్యాణ్‌రెడ్డి (24 ) నలుగురు కలిసి స్కోడా కారు ఎంహెచ్ 02 డిజి 0771లో మంగళవారం రాత్రి పెద్ద అంబర్‌పేట్‌లోని ఓ రిసెప్షన్‌కు వెళ్లారు. తిరిగి అక్కడి నుండి ఉప్పల్ నారపల్లిలో ఉన్న వ్యవసాయ క్షే త్రం వద్ద రాత్రి గడిపారు.బుధవారం ఉదయం తెల్లవారు జామున నారపల్లి నుండి కుంట్లూర్‌కు ఇంటికి తిరుగు ప్రయాణంలో కుంట్లూర్ వద్ద అ తి వేగంతో డిసిఎం టిఎస్ 07 యుకే 2664 కుం ట్లూర్ నుండి పసుమాములకు వెళుతున్న డిసిఎంను కారు అతివేగంతో ఢీకొట్టడంతో కారులో ఉన్న చంద్రసేనా రెడ్డి, వర్షిత్‌రెడ్డి, త్రినాథ్‌రెడ్డి అ క్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాల పాలై న పవన్‌కళ్యాణ్‌రెడ్డిని హయత్‌నగర్ సన్‌రైజ్ అసపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. వా రసులను కోల్పోయిన మూడు కుటుంబాలు గుం డె పగిలేలా రోదించడంతో అందరిని కంటతడి పె ట్టించాయి. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రె డ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు క్యా మ మల్లేష్ హాజరై మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి నివాళులు అర్పించారు.

# ట్రంప్ ఒత్తిడికి తలొగ్గిన మోడీ

## పాక్‌పై ప్రతీకారం తీర్చుకోవడంలో విఫలం -రాజీవ్ వర్ధంతి కార్యక్రమంలో సిఎం రేవంత్

హైదరాబాద్,**మే 21:-(రిపబ్లిక్ న్యూస్)** మోదీ ప్రభుత్వం ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పహల్గాం దాడి తర్వాత దేశం అంతా ముక్త కంఠంతో కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచిందని.. కానీ పాకిస్తాన్ కు బుద్ధి చెప్పడంలో కేంద్రం ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా మోదీ ప్రభుత్వం వెనకడుగు వేసిందని.. గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని విమర్శించారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా.. ఆయన విగ్రహానికి సీఎం రేవంత్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ దేశానికి వన్నె తెచ్చిన నేత రాజీవ్ గాంధీ అని ఈ సందర్భంగా కొనియాడారు. 18 ఏండ్లకే యువతకు ఓటు హక్కు కల్పించారని.. దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీకి సొంతమని అన్నారు. 1971 పాకిస్తాన్ పై ఇందిరా గాంధీ యుద్ధం చేసి బలమైన గుణపాఠం చెప్పారని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. పాక్ ను రెండు ముక్కలు చేసి శాశ్వత గుణపాఠం చెప్పారని అన్నారు. భారత్ పై తీవ్ర వాద ముసుగులో దాడి జరిగితే ఇందిరాగాంధీ తెగువ గుర్తు చేసుకొస్తుందని అన్నారు. దాదాపు 54 ఏండ్ల తర్వాత కూడా ఉక్కు మహిళ తెగువను ప్రపంచం గుర్తు చేసుకుంటుందని అన్నారు. తీవ్రవాదంపై పోరాడటం ప్రతి భారతీయుడి కర్తవ్యమని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆపరేషన్ కేంద్రానికి అండగా నిలిచామని.. క్యాండిల్ ర్యాలీతో తెలంగాణలో కేంద్రానికి మద్దతుగా ర్యాలీ చేశామని గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా కంగ్రెస్ తో పాటు ప్రజలందరూ అండగా ఉన్నప్పటికీ.. ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయి వచ్చిన అవకాశాన్ని మోదీ ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేదని విమర్శించారు. పాకిస్తాన్ విషయంలో అమెరికాకు లొంగిపోయి వెనకడుగు వేసిన మోదీ.. గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విచక్షణ కోల్పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. మొట్టమొదట కేంద్రానికి అండగా నలిచింది తెలంగణ ప్రభుత్వమని. క్యాండిల్ ర్యాలీ తీసి కేంద్రానికి, బలగాలకు అండగా నిలిచామని అన్నారు. ఆ రోజు తాము చేసిన దానికి అభినందించడానికి నోరు కూడా రాలేదని విమర్శించారు. మహాత్మా గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం అసువులు బాసారని, రాజీవ్ విగ్రహంపై సంకుచిత ఆలోచనతో విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ రోజు దేశం అంతా ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. ఈ దేశానికి
స్వాతంత్య్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని.. దేశ ప్రజల హక్కులను, స్వాతంత్య్రాన్ని కాపాడటానికి అండగా నిలబడతామని ఈ సందర్భంగా సీఎం చెప్పారు.

# అందరి జీవితాల్లో యోగా భాగం కావాలి



### నగరంలోని ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర కర్టెన్ రైజర్

### కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

### యోగాసనాలను వేయించిన శిక్షకులు





**కర్నూలు, ప్రతినిధి మే 21:-(రిపబ్లిక్ న్యూస్)** యోగా అందరి జీవితాల్లో భాగం కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..బుధవారం నగరంలోని ఇండోర్ స్టేడియం లో యోగాంధ్ర క్యాంపెయిన్ కు శ్రీకారం చుడుతూ కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, అధికారులు పాల్గొన్నారు. యోగా శిక్షకులచే యోగాసనాలు అభ్యాసం చేయించారు..జిల్లా కలెక్టర్, నగర మేయర్, ఎస్పీ, ఇతర అధికారులు యోగాసనాలు వేశారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 69వ సమావేశంలో 2014 సెప్టెంబర్ లో గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు జూన్ 21వ తేదీన అంతర్జాతీయ దినోత్సవం జరపాల్సిందిగా ప్రతిపాదించారని, ఈ ప్రతిపాదనను 177 దేశాలు ఆమోదించడం జరిగిందన్నారు.. 2015 సంవత్సరం నుండి ప్రతి ఏటా జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు ..యోగా వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై ఈ రోజు నుంచి నెలరోజులపాటు విస్తృతంగా అవగాహన కల్పిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జూన్ 21 వ తేదీన వైజాగ్ లో 5 లక్షల మందితో జరిగే యోగా కార్యక్రమంలో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి పాల్గొంటున్నారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగా ప్రయోజనాలు పొందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు.. యోగాంధ్ర క్యాంపెయిన్ ను ప్రారంభిస్తూ, ఈరోజు యోగాంధ్ర- కర్టెన్ రైజర్ కార్యక్రమం నిర్వహించుకుంటున్నామన్నారు..జిల్లాలో కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. మే 21 నుండి 27 వరకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించి వారికి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు..మే 28 నుండి జూన్ 3 వరకు మండల స్థాయిలో మాస్టర్ ట్రైనర్ లకు శిక్షణ, జూన్ 4 వ తేది నుండి 16 వ తేదీ వరకు గ్రామ/వార్డు స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

**మే 27 వ తేది మాస్ ర్యాలీ,**

మే 28 వ తేదీన మండల స్థాయిలో ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలతో ఈవెంట్ నిర్వహించడం జరుగుతుందని, జూన్ 2వ తేదీన రంగోలి పోటీలను నిర్వహిస్తామని, జూన్ 18, 19 తేదీల్లో పాఠశాలల్లో, కళాశాలలో, యూనివర్సిటీ లలో యోగా కు సంబంధించిన పాటల పోటీలు, యోగా పెయింటింగ్ పోటీలు, యోగా వ్యాస రచన పోటీలు నిర్వహించబడతాయని, ఈ విధంగా ఈ నెల మొత్తం కార్యక్రమాలను ప్లాన్ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు...యోగా వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని, ప్రజలందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగ స్వాములు కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు..నగర మేయర్ బి.వై.రామయ్య మాట్లాడుతూ ఆరోగ్య భారతదేశం ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి యోగ దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం సంతోషదాయకం అని తెలిపారు.. జీవనశైలిలో యోగా చాలా ముఖ్యమన్నారు.. పాఠశాలల్లో కూడా యోగా క్లాస్ ను ప్రారంభిస్తే బాగుంటుందని సూచించారు.. యోగా వల్ల ఆరోగ్యంతో పాటు, చదువుల్లో, ఆటల్లో, అన్నింటిలోనూ చురుకుగా ఉండవచ్చని తెలిపారు. అందరూ యోగాను భాగం చేసుకోవాలని సూచించారు..జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ మే 21 నుండి జూన్ 21 వ తేదీ వరకు నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాల షెడ్యూలు ను ప్రకటించారు.. ఈ నెలంతా జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు యోగాంధ్ర క్యాంపెయిన్ కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. యోగా కార్యక్రమాల్లో పాల్గొనే వారు యాప్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. యోగా వల్ల మానసిక ఆరోగ్యం సాధ్యమవుతుందని, ఒత్తిడి తగ్గి ప్రశాంతత లభిస్తుందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం యోగాసనాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు అంతకుముందు యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా నగరం లోని టౌన్ మోడల్ హైస్కూల్ లో యోగా ఉత్సవాలకు సంబంధించిన బెలూన్ ను కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్ ఎగురవేశారు..కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, నగర మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డి ఆర్వో వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్,డిఎంహెచ్వో శాంతి కళ, ఆయుష్ శాఖ డా.ప్రసాద్, యోగా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అవినాష్, యోగా శిక్షకులు మునిస్వామి, విజయ్ కుమార్, డా.ముంతాజ్ బేగం, గౌరీ, జిల్లా అధికారులు, అభ్యాసకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు..

# 18 సంవత్సరాలు నిండిన యువత ఓటు నమోదు చేసుకోవాలి

### జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య.



**కర్నూలు ప్రతినిధి మే 21 (రిపబ్లిక్ న్యూస్ )** 18 సంవత్సరములు నిండిన యువత ఓటు నమోదు చేసుకునేలా చూడాలని పాణ్యం పొలిటికల్ పార్టీ ప్రతినిధులకు జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పాణ్యం నియోజకవర్గ పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సమావేశం నిర్వహించారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 18సంవత్సరములు నిండిన యువత ను మరియు ట్రాన్స్ జెండర్స్ ను గుర్తించి ఫామ్ 6 ద్వారా ఓటు నమోదు చేసుకునేలా చూడాలని పాణ్యం నియోజకవర్గ పొలిటికల్ పార్టీ ప్రతినిధులకు జాయింట్ కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు పాణ్యం నియోజకవర్గంలో 1177 డూప్లికేట్ ఓట్లను గుర్తించి తొలగించడం జరిగిందన్నారు. దాదాపు 500 నూతన ఓటర్లను నమోదు చేయడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలో 1200 ఓట్లు దాటి ఉన్నటువంటి పోలింగ్ స్టేషన్లను గుర్తించి, అదనముగా ఉన్న ఓటర్లను ఫార్మ్ 8 ద్వారా ఇతర పోలింగ్ స్టేషనులకు బదిలీ చేయడం జరుగుతుందన్నారు. ఓటరు నమోదు కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని తెలియజేశారు. ప్రతి సంవత్సరం నవంబర్, డిసెంబర్, జనవరి, మాసాలలో ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. వివాహం చేసుకొని వెళ్లిన మహిళలు, ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు, వలసలు వెళ్లినవారు తమ ఓటును బదిలీ చేసుకోవచ్చు అని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు.పొలిటికల్ పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బిఎల్వోలు సక్రమంగా విధులు నిర్వహించేలా చూడాలని, బి ఎల్ వో లు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లు వెరిఫికేషన్ జరిపి డూప్లికేట్ ఓట్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని, నియోజకవర్గంలోని ట్రాన్స్ జెండర్స్ గుర్తించి వారికి ఓటు హక్కు కల్పించాలని, జాయింట్ కలెక్టర్ ని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రతినిధి మంజునాథ్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి రామశేషయ్య, బిజెపి పార్టీ ప్రతినిధి నాగరాజు, సిపిఎం పార్టీ ప్రతినిధి రామకృష్ణ, ఐ ఎన్ సి పార్టీ ప్రతినిధి ఎస్ రజాక్ వల్లి, కల్లూరు తహశీల్దార్ ఆంజనేయులు, పాణ్యం తహశీల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి, గడివేముల తహశీల్దార్ వెంకటరమణ, ఓర్వకల్లు డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ జి అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

# తుగ్గలి పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కర్నూలు జిల్లా ఎస్పీ. విక్రాంత్ పాటిల్ ఐపియస్





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 21)** తుగ్గలి పోలీసు స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, నేర నియంత్రణ కు చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.జిల్లా ఎస్పీ తో పాటు పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య , పత్తికొండ రూరల్ సిఐ పులిశేఖర్, తుగ్గలి ఎస్సై క్రిష్ణమూర్తి ఉన్నారు.

# నేర నియంత్రణ కు చర్యలు తీసుకోవాలి.

### జొన్నగిరి పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ. విక్రాంత్ పాటిల్





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 21)**జొన్నగిరి పోలీసు స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి ఆరా తీశారు.ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, నేర నియంత్రణ కు చర్యలు చేపట్టాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.సైబర్ నేరాల పై, మహిళ చట్టాల పై, నూతన చట్టాల పై ప్రజలకు అవగాహన చేయాలన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య , సిఐ పులిశేఖర్, జొన్నగిరి ఎస్సై మల్లికార్జున ఉన్నారు.

# ఘర్షణ కేసులో 7 మందికి 5 సంవత్సరాల జైలు శిక్ష,



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్ మే 21)** 2021 సంవత్సరంలో కర్నూలు, బంగారు పేట లో రోడ్డు వేసే సమయంలో జరిగిన ఘర్షణ కేసులో అప్పటి కర్నూలు టు టౌన్ సిఐ, సిబ్బందికి గాయాలు కావడానికి కారణం అయిన విషయంలో 7 మంది నిందితులకు ( 5 మంది మహిళలు, ఇద్దరు పురుషులు) 5 సంవత్సరాల జైలు శిక్ష , ఒక్కొక్కరికి రూ. 2 వేల జరిమానా విధిస్తూ కర్నూలు అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి దివాకర్ బుధవారం తీర్పు వెలువరించినట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు లక్ష్మీ (35) కర్నూలు, బంగారుపేట , నీలిశికారి బెల్కి (35) కర్నూలు, బంగారుపేట,ఎన్. నరసింహులు (21) బాపుజి నగర్ , వడ్డేగిరి కర్నూలు. నీలిశికారి సుగుణ(45), కర్నూలు, బంగారుపేట.ప్రసాద్ (20) , కర్నూలు, బంగారుపేట. నీలిశికారి నాగమణి (29) కర్నూలు, బంగారుపేటనీలిశికారి బెగిని (35) కర్నూలు, బంగారు పేట,అప్పటి సిఐ పార్థసారథి రెడ్డి పిర్యాదు మేరకు కర్నూలు టు టౌన్ పియస్ క్రైమ్ నెంబర్ 461/ 2021 %ఖ/o 147,148, 307, 332, 324 =/ఔ 149 ఖ్రాజ% క్రింద కర్నూలు టు టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. అప్పటి టూ టౌన్ సిఐ పార్థసారథిరెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టి, కేసుకు సంబందించిన అన్ని ఆధారాలను, సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. అన్ని కోణాల్లో విచారించిన కర్నూలు అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి దివాకర్ 7 మంది నిందితులకు 5 సంవత్సరాల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ. 2 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. స్పెషల్ పిపిలు, దర్యాప్తు అధికారులు, కేసులో కీలక తీర్పు వచ్చేలా పని చేసిన ప్రస్తుత కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజా రావు , కోర్టు హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్, కానిస్టేబుల్ రామకృష్ణను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ప్రత్యేకంగా అభినందించారు.

### మొబైల్ డిస్పెన్సివ్ యూనిట్ ను రద్దు చేస్తూ ఇచ్చిన స్టేట్ మెంట్

# ఉద్యోగం కల్పించి మా కుటుంబాలను ఆడుకోవాలి.







**కర్నూలు ప్రతినిధి మే 21(రిపబ్లిక్ న్యూస్)** గత ప్రభుత్వం 2021లో పిడిఎస్ రేషన్ పంపిణీ కోసం 9260 ఎండియు వాహనాలు తీసుకొని నిరుద్యోగులందరికీ ఉద్యోగం కల్పించి ఆరు సంవత్సరాల వరకు మాకు పని కల్పిస్తూ జీవోను జారీ చేసి మా అందరి కి జీవనోపాధి కల్పించారు. 2021 నుండి 2025 మే నెల వరకు కష్టనష్టాలను వడిదుడుకులను ఓర్చుకుంటూ, కరోనా కష్టకాలంలోనూ డబల్ తంబు ఉంటే కూడా ప్రాణాలను పణంగా పెట్టి పని ఒత్తిడి పెరిగిన రేషన్ ఇస్తూ రెడ్ జోన్లలో కూడా పంపిణీ చేయడం జరిగినది.2024 సెప్టెంబర్ నెలలో విజయవాడ వరద బాధితుల సహాయార్థం దాదాపుగా మూడు జిల్లాల్లోని 3000 పైచిలుకు బళ్ళు ఐదు రోజులు నిద్ర ఆహారాలు మాని సొంత డబ్బులతో వరద బాధితులకు ఆహార ధాన్యాలు గవర్నమెంట్ వారి నిర్ణయం ప్రకారం పని చేసినాము. అమరావతి పునర్నిర్మాణ ప్రధానమంత్రి గారి కార్యక్రమంలోనూ ఎండి యు వాహనాలను వినియోగించడం జరిగినది. ప్రతి గవర్నమెంటు పనిలోనూ మా వంతు కృషిగా ఎండియూ ఆపరేటర్స్ గా మేము ముందు వరుసలో ఉన్నాము. నిన్న అనగా 20-5-2025వ తేదీన జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో అర్థాంతరంగా మా యొక్క 9260 ఎండియు వాహనాలను రద్దు చేస్తూ జీవో జారీ చేయడం జరిగినది అది కూడా ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా వాహనాలను రద్దు చేస్తున్నట్టు గౌరనీయులు నాదెండ్ల మనోహర్ పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రకటించారు. దీనివలన ఒక్కొక్క మొబైల్ డిస్పెన్సివ్ యూనిట్ కి రెండు కుటుంబాల చొప్పున 18520 కుటుంబాలు జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడ్డాయి.

మా యందు దయవుంచి ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ అగ్రిమెంట్ ప్రకారం 2027 జనవరి నెల వరకు కొనసాగించాలని కోరుకుంటున్నాము. అలాగే మాసేవలను కొనసాగిస్తూ మాకు ప్రభుత్వం లో పని కల్పించి మమల్ని మా కుటుంబలని ఆదుకుంటారని మనవి. ఎండియు ఆపరేటర్ల తరపున తమరిని సవినయంగా చేసుకొనుచున్నాము.

# యోగాంధ్రలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయండి

### - సచివాలయ సిబ్బందితో కమిషనర్ యస్.రవీంద్ర బాబు

### - జూన్ 21వ వరకు ప్రచార కార్యక్రమాలు - ఆస్తి పన్ను మదింపు పక్కాగా చేపట్టండి



**కర్నూలు ప్రతినిధి మే 21(రిపబ్లిక్ న్యూస్)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంపై ప్రజల్లో చైతన్యం కలిగించి మాసోత్సవ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. బుధవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ మందిరంలో అడ్మిన్, అమినిటీస్, ప్లానింగ్, శానిటేషన్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు యోగా ప్రాముఖ్యతను విస్తృత ప్రచారం ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించాలని, 40% మంది ప్రజలు యోగాంధ్రలో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన యోగాంధ్ర యాప్‌లో సుముఖంగా ఉన్న వారి వివరాలను నమోదు చేయాలని, వచ్చే నెల 21న కర్నూలులో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి పెద్దసంఖ్యలో ప్రజలు తరలి వచ్చేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం మాసోత్సవ కార్యాచరణను వివరించారు.

**ఆస్తి పన్ను మదింపు పక్కాగా చేపట్టండి**



రాష్ట్ర వ్యాప్తంగా నగర/పట్టణాల్లో కొంతమంది యజమానులు అధునాతన భవనాలు కట్టినా పాత ఇంటి బిల్లులు ఇంకా జనరేట్ అవుతునందున, వాటిని పునః పరిశీలన ద్వారా సరి చేయాలని కమిషనర్ సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. ఇంటింటి సర్వే పక్కాగా చేపట్టి, కొలతలకు విరుద్ధంగా పన్ను ఉండటం, కొత్తగా భవనాలు నిర్మించినా, మొదటి అంతస్తు వరకు పన్ను వేసి రెండు, మూడు అంతస్తులకు పన్నులు లేకపోవడం, కాలనీలకు పన్నులు వేయకపోవడం, డాక్యుమెంట్లు సరిగ్గా లేవని పన్నులు వేయకపోవడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని క్షుణ్ణంగా పునః పరిశీలించాలని సూచించారు. ఏమాత్రం తగ్గినట్లు అనుమానం ఉన్నా తక్షణమే వాటికి పన్నులు విధించాలని ఆదేశించారు. నగరంలో పునః పరిశీలన ద్వారా రూ.15.54 కోట్ల అదనపు పన్ను ఆదాయం రావాల్సి ఉందన్నారు. అలాగే ట్యాబ్ కనెక్షన్‌లను సైతం పరిశీలించాలని, ఏవైనా కారణాలతో కొళాయి చార్జీలు విధించకపోయి ఉంటే తక్షణమే చార్జీలు వేయాలని పేర్కొన్నారు. వచ్చే నెల 15 వరకు ఈ సర్వే పూర్తి చేయాలని, ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించిన కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.

సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, ఆర్ఓ జునైద్, సూపరింటెండెంట్ వాజిద్, ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యతో విద్యార్థులు

# ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు

### రాజారామ్ కొల్లే.వ్యక్తిత్వ వికాస నిపుణులు.

**కర్నూలు ప్రతినిధి మే 21 (రిపబ్లిక్ న్యూస్)**



కర్నూలు, నగరంలోని స్థానిక శ్రీలక్ష్మీ హైస్కూల్ లో పినాక ప్రజా సాధికార ట్రస్టు మరియు ఐఆర్ఎస్ అధికారి బి.యాదగిరి,అమీలియో హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ ఆధ్వర్యంలో రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్ నిర్వహణలో విద్యార్థిని,విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్,గ్రూప్స్, సివిల్స్,గైడెన్స్ కోర్సుకై పినాక ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో చెన్నై నుండి విచ్చేసిన వ్యక్తిత్వ వికాస నిపుణులు రాజారామ్ కొల్లే రెండురోజుల శిక్షణ తరగతులకు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చునని విద్యార్థులు ఖచ్చితమైన లక్ష్యాలను నిర్దేశించుకోవడం వాటిని సాధించడానికి క్రమశిక్షణతో కృషిచేస్తే తప్పకుండా విజేతలవుతారని అన్నారు ఈ కార్యక్రమంలో రాయలసీమ రవికుమార్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా పినాక ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా వసతిసదుపాయాలను కల్పిస్తూ శిక్షణను అందిస్తున్నామని గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు గ్రూప్స్ ,సివిల్స్ గైడెన్స్ మరియు ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టడం, ఇంటర్వ్యూలను ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఐఆర్ఎస్ అధికారి బి.యాదగిరి, డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ మొదలుపెట్టిన శిక్షణ తరగతులు విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సునీతా రోజ్, స్వర్ణ సంజన్న,జాయిస్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం

# ఎలాంటి అభివృద్ధి కి నోచుకోలేదు

### -కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది - ఎం.పి బస్తిపాటి నాగరాజు





**కర్నూలు ప్రతినిధి మే 21 (రిపబ్లిక్ న్యూస్)**గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం ఎలాంటి అభివృద్ధి కి నోచుకోలేదని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు ఆరోపించారు... వెల్దుర్తిలో పత్తికొండ ఎం.ఎల్.ఏ కే. ఈ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు తిక్కారెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు.. కార్యక్రమంలో భాగంగా ముందుగా పార్టీ వ్యవస్థాపకులు , మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. అనంతరం మృతి చెందిన కార్యకర్తలకు సంతాపం తెలిపారు.. ఈ సందర్భంగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ జగన్ తన ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అంధకారం లోకి నెట్టేసారని.. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన సంవత్సరం లోపే రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.. జిల్లాలో ను పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.. పత్తికొండ లో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ 20 ఏళ్ల కలను టీడీపీ ప్రభుత్వం నెరవేర్చిందని, గుండ్రేవుల ప్రాజెక్టును నిర్మించి జిల్లా వాసులకు నీటి కష్టాలను తీరుస్తామన్నారు.. ఇక పార్టీ కోసం కష్టపడే వారికి గుర్తింపు తో పాటు పదవులు వస్తాయన్నారు.. సామాన్య కార్యకర్తలు సైతం నాయకులుగా ఎదిగేది ఒక్క తెలుగుదేశం పార్టీలోనేనన్నారు.. సాధారణ ఎంపీటీసీ గా ఉన్న తనని ఎం.పి గా చేసిన ఘనత టీడీపీకే దక్కుతుందని ఎం.పి తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కే.ఈ ప్రభాకర్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ వెంకట రాముడు, శాలివాహన కార్పొరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర , టిపిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# మే 31 న చలో సిద్దేశ్వరంను విజయవంతం చేద్దాం...!

### మన హక్కులపై గళం విప్పుదాం..!! - ప్రజలకు పిలుపునిచ్చిన బొజ్జా దశరథరామిరెడ్డి

**నంద్యాల మే 31( రిపబ్లిక్ న్యూస్) :**
పాలకుల నిర్లక్ష్యం వలన రాయలసీమ ఏ రంగంలోనూ అభివృద్ధి చెందక వెనుకబాటుకు గురవుతోందని, రాయలసీమ హక్కుల కోసం ప్రజలంతా సంఘటితం అయి రాజకీయ నాయకులు, పాలకుల మీద ఒత్తిడి తీసుకురావాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మే 31 న సంగమేశ్వరంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి నిర్వహించే ప్రజా బహిరంగసభ లో భాగంగా నంద్యాల జిల్లా బండిఆత్మకూరు మండలం సంతజూటూరు గ్రామంలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.

**ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ...**



కె.సి.కెనాల్ ఆయకట్టు స్థిరీకరణ కోసం గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మించాలని కోరుతూ రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో వేలాదిమంది ప్రజలతో 2018 సంవత్సరంలో రెండు రోజులు పాదయాత్ర నిర్వహించిన నేపథ్యంలో అప్పటి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను గుర్తించి 2019 సంవత్సరం ఫిబ్రవరిలో గుండ్రేవుల రిజర్వాయర్ కు అనుమతులు ఇస్తూ శంకుస్థాపన చేసారన్నారు. అయితే తరువాత వచ్చిన వైసిపి ప్రభుత్వం గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు ఆపుచేయడంతో సమితి ఐదేళ్ళ పాటు అనేక ఉద్యమాలు చేసిన విషయాన్ని గుర్తు చేసారు. ఇప్పుడు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మించమని సమితి ప్రభుత్వానికి నివేదిస్తే నిధులు లేవని చెప్పడం విడ్డూరంగా వుందన్నారు. అమరావతి పరిసరప్రాంతాలలో అవసరం లేకపోయినా వందలాది కోట్లతో రిజర్వాయర్ల నిర్మాణం చేపడుతూ రాయలసీమ ప్రాజెక్టులకు మొండి చేయి చూపుతోందని బొజ్జా దుయ్యబట్టారు. రాయలసీమ పట్ల దశాబ్దాలుగా పాలకులు మోసం చేస్తూ మభ్యపరిచే మాటలు చెబుతూ వున్నారనీ.. అప్పుడేమో పట్టిసీమ నీళ్ళన్నీ రాయలసీమకే అని చెప్పి అరచేతిలో వైకుంఠం చూపించారు...ఇప్పుడేమో గోదావరి బనకచర్ల అంటూ మరోమారు రాయలసీమ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రాజెక్టుల కింద పంట కాలువల మరమ్మత్తులకు నిధులు లేవంటున్న ప్రభుత్వం అమరావతి ప్రాంత అభివృద్ధికి వేలాది కోట్ల రూపాయలను విడుదల చేయడం రాయలసీమ సమాజం పట్ల సవతి ప్రేమను చూపడమేనని తూర్పారబట్టారు. ఈ నేపథ్యంలో ప్రజలంతా జాగరూకులై మన హక్కులను మనం సాధించే దిశగా అడుగులు వేయాలనీ, మన హక్కుల సాధనే లక్ష్యంగా మే 31 న సంగమేశ్వరంలో జరిగే ప్రజా బహిరంగసభలో ప్రతి గ్రామం నుంచి తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బహిరంగసభ కు సంబంధించి కరపత్రాలు, స్టిక్కర్ లను ఇంటింటికీ పంపిణీ చేసారు.
ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వై.యస్.రెడ్డి తో పాటు మహేశ్వరరెడ్డి, పలసాని పక్కీర్ రెడ్డి, నాగసుధాకర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ కి ఘన నివాళి

**నంద్యాల మే 21( రిపబ్లిక్ న్యూస్) :**
జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు పాల్గొన్నారు
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ కార్యదర్శి మస్తాన్ ఖాన్ మాట్లాడుతూ ఆయన సేవలు కొనియాడారు కంప్యూటర్ రంగాన్ని భారతదేశానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ !సాంకేతిక రంగానికి మారుపేరు రాజీవ్ గాంధీ.
చిత్రపటానికి పూలమాల వేసి ఘణనివాళులు అర్పించిన కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఈ కార్యక్రమం లో పాల్గొని ఘన నివాళులు అర్పించారు.సందర్భంగా కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ సేవా రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆగస్టు 20 1944 జన్మించారు. మరణానంతరము 1984-1989 మధ్య కాలం లో.. ప్రధానిగా చేశారు. అతి పిన్న వయస్సులు ప్రధానిగా చేసిన ఘనత రాజీవగాంధీ గారిది. రాజీవగాంధీ గారి పూర్తి పేరు రాజీవ్ రత్న గాంధీ. అయన ప్రధాని గా చేసిన ఎటువంటి భేషజం లేకుండా ప్రజలకోసం ఆలోచించిన వ్యక్తి.రాజావగాంధీ ప్రధానిగా ఉన్న సమయం లో అనేక అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత రాజీవగాంధీ గారిది.రాజీవగాంధీ ప్రధానిగా ఉన్న సమయం లో అనేక విప్లవత్మాక సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో



ముందుకు నడిపించారు. ఒక గొప్ప శక్తి వంతమైన రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి.. రాజీవగాంధీ. 1966 లో యూకే విద్యాభ్యాసం పూర్తి చేసుకుని ఇండియా కి తిరిగి వచ్చి పైలట్ గా ఉద్యోగ బాధ్యతలను చేపట్టడం జరిగింది. 1968 లో తను ఇష్టపడిన సోనియా గాంధీ ని పెళ్లిచేసుకోవడం, వారికి ఇద్దరు పిల్లలు వారే రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ. 1980 లో సోదరుడు సంజయ్ గాంధీ విమాన ప్రమాదం లో మరణించడం, తల్లి ఇందిరా గాంధీ బలవంతం వల్ల దేశ రాజకీయాల్లో కి రావడం జరిగింది. సంజయ్ గాంధీ ప్రాతినిధ్యం వహించిన ఆమెథి %అ% నియోజకవర్గం నుంచి లోక్ సభ కు పోటీ చేసి గెలుపు పొంద పార్లమెంట్ లో అడుగు పెట్టడం జరిగింది.1984 అక్టోబర్ 31 ఇందిరాగాంధీ దారుణ హత్య తరువాత రాజీవగాంధీ గారు ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు.1984 డిసెంబర్ లో జరిగిన ఎన్నికలలో 411 స్థానాలు సాధించిన అతి పెద్ద పార్టీ కాంగ్రెస్. రాజీవగాంధీ హయం లో తెలీకమ్యూనికేషన్స్ లో విప్లవత్మక మార్పులు తెచ్చారు, సైన్స్ %ఖఅం% టెక్నాలజీ, %ు% రంగం ఎంతో అభివృద్ధి చెందింది. ఈ రోజు %ు% రంగం అభివృద్ధి చెంద దానికి కారణం రాజీవగాంధీ గారు. గ్రామీణభివృద్ధి, కంప్యూటర్ రంగాన్ని అభివృద్ధి చేసి దేశాన్ని సంకేతం గా ముందుకు తీసుకు వెళ్లిన వ్యక్తి రాజీవగాంధీ గారు. పారిశ్రామిక రంగంలో పన్ను తగ్గింపు విధానాన్ని అవాలంభించి, రక్షణ, విమానయన, వాణిద్య రంగలు అభివృద్ధి చెందడానికి కారణం రాజీవ్ గాంధీ. ఈ విధానం వలన ఆధునిక ఆర్థిక విధానం వలన విదేశి పెట్టుబడులను ఆకర్షించి పెట్టుబడులకు భారత్ ని స్వర్గధామం చేసిన ఘనత రాజీవ్ గాంధీ గారి ది.1986 లో న్యూ నేషనల్ పాలసీ ఫర్ ఎడ్యుకేషన్ ప్రవేశపెట్టిన ఘనత రాజీవగాంధీ గారిది. ఈ పాలసీ వల్ల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకి ఎంతో తోడపడింది. నవోదయ పాఠశాలలు స్థాపించి విద్యలో ఒక గొప్ప మార్పు కు కారణమైన వ్యక్తి రాజీవ్ జీ.1987 లో బ్లాక్ బోర్డు ఆపరేషన్,1985 లో ఇందిరాగాంధీ ఓపెన్ యూనివర్సిటీ, నవోదయ స్కూల్స్ వీటి వల్ల గ్రామీణ లో ఉన్న వారు విద్యావంతులుగా అవడానికి కారణమైన వ్యక్తి రాజీవగాంధీ.ఆయన గురించి చెప్పాలి అంటే చాలా ఉంది. సమయం లేదు. మనం అందరం రాహుల్ ని ప్రధాని ని చేసి ఆ సంతోషాన్ని రాజీవగాంధీ గారి కి అంకితం చేయాలని పిలుపునిచ్చారు

# సమస్యలు పునరావృతం కాకుండా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

### జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ -సభ్యులు లేవనెత్తిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం, మే 21 :**
సమస్యలు ఆయా శాఖల అధికారులు దృష్టికి తీసుకురాగా మళ్ళీ అవి పునరావృతం కాకుండా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో బుధవారం జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించారు సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, టిటిడి బోర్డు సభ్యులు మరియు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, డిప్యూటీ సిఈఓ రామసుబ్బయ్య, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.లి
ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ... ఉమ్మడి అనంత జిల్లాలలో సమస్యలను జడ్పిటిసిలు,ఎంపీపీలు ఆయా శాఖల అధికారులకు లికిత పూర్వకంగా అందజేయాలన్నారు సమస్యలు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ లో పలు మరమ్మతు పనులు చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు ఇచ్చిన సమస్యలు సకాలంలో పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని, సమస్యల పరిష్కరించిన తర్వాత సభ్యులకు తగిన సమాచారం అందించాలనన్నారు.
జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ జడ్పీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా సర్వజన ఆస్పత్రిలో రాత్రిపూట కూడా తనిఖీలు చేయాలని, రాత్రిపూట డ్యూటీ వేసిన వారు ఎమర్జెన్సీలో ఉన్నారా లేదా అనేది తనిఖీలు చేయాలని ఆసుపత్రిని మరింత బలోపేతం చేయాలని జిజిహెచ్ సూపరింటెండెంట్ ని ఆదేశించారు. పలు పీహెచ్సీలలో ఆయా పడకలకు సరిపడాకంటే ఎక్కువమంది వస్తున్నారని, డ్రగ్స్ బడ్జెట్ కోసం స్పెషల్ సెక్రటరీకి లేఖ రాశామని, పీహెచ్సిలలో ఖాళీల గురించి ప్రతిపాదనలు పంపించామని, రాబోయే రోజుల్లో సేవలను మరింత మెరుగు పరుస్తామన్నారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో తాము పర్యటించామని, వజ్రకరూరు పిహెచ్సిలో డాక్టర్లు ఉన్నారా లేదా అనేది చూడాలని, లేకపోతే ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని డిసిహెచ్ఎస్ ని ఆదేశించారు. శెట్టూరు




పిహెచ్సిని తనిఖీ చేసి డాక్టర్లు ఎందుకు అందుబాటులో ఉండడం లేదో రెండు వారాలలోపు నివేదిక అందించాలని డిఎంహెచ్ఓని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గర్భవతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించేలా చూడాలన్నారు. ఆర్డిటి ఎఫ్సిఆర్ఏ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టిలో ఉందని, సీఎం ఎంపీల ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లేలా చర్యలు తీసుకున్నారని, జిల్లా పర్యటనలో రాష్ట్ర గవర్నర్ దృష్టికి కూడా ఈ విషయమై ప్రజా ప్రతినిధులు తీసుకురావడం జరిగిందని, కేంద్రం క్షుణ్ణంగా పరిశీలించి మంచి నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నామన్నారు. ఇటీవల ఆసుపత్రులకు హెచ్డిఎస్ నిధులు ఇచ్చామన్నారు.గ్రూప్ 4 ఉద్యోగుల నియామకానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ఆసుపత్రులలో నర్సులు, టెక్నీషియన్ల నియామకానికి నోటిఫికేషన్ జారీచేశామన్నారు. రెండు వారాల్లో వీటిని పూర్తి చేస్తామన్నారు.పిహెచ్సి, సిహెచ్సి తనిఖీలకు సంబంధించిన ప్రొఫార్మాను తయారు చేయాలని డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ లను ఆదేశించారు. ఆయా నియోజకవర్గాల్లోని పిహెచ్సి, సిహెచ్సిలను వికేంద్రీకరణ చేశామని,నియోజకవర్గ ప్రత్యేక అధికారులు వారానికి ఒక పిహెచ్సి, సిహెచ్సిలను తనిఖీ చేసేలా చూడాలన్నారు. వారిచ్చే నివేదికల ఆధారంగా జిల్లా యూనిట్ గా డి ఎం హెచ్ ఓ చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందని డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ లు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేసేందుకు ఉత్సాహంగా ఉన్న గైనకాలజిస్ట్ లు, చిన్నపిల్లల స్పెషలిస్టులు ఎవరైనా ఉంటే తెలియజేయాలని, వాకిన్ ఇంటర్వ్యూలు చేసి వారిని నియమిస్తామన్నారు. ఉపాధి హామీ పథకం కింద పనులు చేయకపోయినా డబ్బులు తీసుకోవడంపై ఏపిడిలను నియమించి తప్పులు జరిగితే చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎలాంటి తప్పులు జరగకుండా చూడాలని డ్వామా పిడి ని ఆదేశించారు. త్వరలో రెవెన్యూ ప్రమోషన్లు జరుగుతాయని, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లకు కూడా ప్రమోషన్లు ఇస్తామని, ఆయాచోట్ల ఖాళీల సమస్య పరిష్కరిస్తామన్నారు. చుక్కల భూములకు సంబంధించి ప్రతి శుక్రవారం జాబితాపై సమావేశం పెట్టి దరఖాస్తులను పరిష్కారం చేస్తున్నామని, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారి వివరాలను తెలియజేయాలని, అట్టి వారి భూములను చుక్కలభూమినుండి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చుక్కల భూములు సాగు చేసుకుంటున్న వారి అడంగల్ చూపించి బ్యాంకులు రుణాలు ఇవ్వాలని అధికారులు బ్యాంకులకు చెప్పాలని, ఈ విషయమై బ్యాంకులకు లిఖితపూర్వకంగా ఆదేశాలు కూడా జారీ చేస్తామన్నారు. చెరువుల కింద ,లోతట్టు ప్రాంతాల్లో, కాలువలు, వంకలలో అక్రమంగా ఇల్లు కట్టుకుని ఉన్న వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని, ఈ విషయమై వారికి నోటీసులు కూడా ఇది వరకే జారీ చేశామని, నీళ్లు రాకమునుపే లోతట్టు ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని మరొకమారు విజ్ఞప్తి చేశారు. కొత్తగా వచ్చిన ఆయా మండలాల ఏఈలకు ప్రోటోకాల్ గురించి వివరించాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు సభ్యులు తీసుకువచ్చిన సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు..ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో రోజుకు





2 వేలు వరకు తక్కువ కాకుండా ఓపిలు చూడడం జరుగుతోందని, తాము హాస్పిటల్లో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని, గత నాలుగైదు నెలల నుంచి ఆస్పత్రి గాడిలో పడిందన్నారు. జిజిహెచ్ కు వచ్చిన ప్రతి రోగికి తగిన చికిత్స అందించి పంపిస్తున్నారన్నారు
ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ శెట్టూరు పీహెచ్సీలో డాక్టర్లు లేక ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని, పేదవారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, డాక్టర్లను అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. గత ఐదు ఏళ్లలో ఎలాంటి రోడ్లు వేయలేదన్నారు. 50 ఏళ్ల నుంచి జిల్లాకు, కళ్యాణదుర్గంలో హాస్పిటల్ ద్వారా సేవలు చేస్తున్న ఆర్డిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ కి సంబంధించిన సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతో కలిసి తాను రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి విన్నవించుకున్నామని, ఈ విషయమై 2024 లో ఆగస్టులో కేంద్ర మంత్రి అమిత్ షాకు లేఖ రాశామని, ఆయన తిరిగి సమాధానం కూడా ఇచ్చారన్నారు. ఆర్డిటిని అందరం కలిసికట్టుగా కాపాడుకుందామన్నారు.శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ చుక్కల భూముల విషయమై అత్యవసరమైన, స్పష్టమైన కేసులకు సంబంధించి రైతుల వివరాలు అందించాలని, దరఖాస్తులు ఏ స్థాయిలో ఉన్నాయో తెప్పించుకుని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.నార్పల జడ్పిటిసి ,జెడ్పి డిప్యూటీ చైర్మన్ మాట్లాడుతూ మండలంలోని పిహెచ్సిలో స్కానింగ్ మిషన్ నిరుపయోగంగా ఉందని, స్కానింగ్ మిషన్ ఆపరేటర్ ను ఏర్పాటు చేయాలని, గర్భవతులకు స్కానింగ్ చేయించేలా చూడాలని, 55 వేల జనాభా ఉన్న మండలంలో ఆసుపత్రిని 30 పడకలకి పెంచాలని,24 గంటల పాటు డ్యూటీ డాక్టర్లను ఏర్పాటు చేయాలని, నగరంలోని జిజిహెచ్ లో శుభ్రత పాటించేలా చూడాలని, జెడ్పీ షాపులు నిరుపయోగంగా ఉన్నాయని, జడ్పీలో సభ్యులకు కోసం ఏర్పాటు చేసిన వసతి గృహాలు నిరుపయోగంగా ఉందని వాటినిఅవసరమైన మరమ్మతులు చేయించి సభ్యులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. వజ్రకరూరు ఎంపీపీ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఆసుపత్రి కట్టించామని, డాక్టర్లను, నర్సులను ఏర్పాటు చేయాలని కోరారు. మండలంలో నిర్వహించే సమావేశాలకు విద్యుత్ ఏఈ రావడం లేదన్నారు. శెట్టూరు జడ్పిటిసి మాట్లాడుతూ మండలంలోని పీహెచ్సీలో తగిన సిబ్బంది లేరన్నారు. ఆత్మకూరు జెడ్పిటిసి మాట్లాడుతూ పిహెచ్సిలో స్వీపర్ లేరని, రోగులకు మందులు అందడం లేదని, సమస్యలు పరిష్కరించాలని అంబులెన్సును పనిచేసేలా చూడాలన్నారు. జడ్పిటిసి మాట్లాడుతూ పశువుల షెడ్ కోసం దరఖాస్తు చేసుకుంటే ఎమ్మెల్యే చెప్పాలని అధికారి నిర్లక్ష్యమైన సమాధానం చెప్పారన్నారు. అనంతపురం రూరల్ జెడ్పిటిసి మాట్లాడుతూ ఉపాధి పనులలో అవకతవకలు చేస్తున్నారని, కక్కలపల్లి, చియ్యేడు, కామారుపల్లి, తదితర గ్రామాల్లో పలువురు టెక్నికల్ అసిస్టెంట్లు 20 మంది కూలీలు పనులకు వచ్చినా 60 మంది వచ్చినట్లు రాస్తున్నారన్నారు. నల్లమడ జడ్పిటిసి మాట్లాడుతూ 2014 నుంచి చుక్కల భూముల దరఖాస్తుల పెండింగ్ ఉన్నాయని,వాటిని తొలగించాలన్నారు. రొళ్ల జడ్పిటిసి మాట్లాడుతూ మండలంలో రైతులు ట్రాన్స్ఫార్మర్ల కోసం దరఖాస్తు చేశారని, సీనియారిటీ లేకుండా కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి ట్రాన్స్ఫార్మర్లు ఇస్తున్నారని, సీనియార్టీ ప్రకారం ట్రాన్స్ఫార్మర్లు ఇచ్చేలా చూడాలన్నారు. కళ్యాణదుర్గం ఎంపిపి మాట్లాడుతూ ఎంపీపీ కార్యాలయానికి తగిన సిబ్బందిని నియమించాలన్నారు. ఇలా పలువురు ఎంపీటీసీ, జడ్పిటిసిలు తమ సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాకు చెందిన ఆయా శాఖల జిల్లా అధికారులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888



# కాకినాడ ఐడిఎ ఐ ఎమ్ ఎ ఆధ్వర్యాన జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవం.

**కాకినాడ జిల్లామే 21, (రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక జన్మభూమి పార్క్ వెనక ఉన్న సాయిభార్గవ స్కానింగ్ సెంటర్ నందు కాకినాడ ఐడిఎ మరియు ఐ ఎమ్ ఎ ఆధ్వర్యాన జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవం సంధర్భంగా విద్యార్థులకు వైద్యుల కు సిబ్బంది కీ జాతీయ పతాకాలు అందజేసారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐ ఎమ్ ఎ కార్యదర్శి డా చిట్ల కిరణ్ మాట్లాడుతూ "ఉగ్రవాదం అనేది కేవలం ఒక పదం కాదని, ఇది మానవాళికి మరియు ప్రపంచ శాంతికి ముప్పు అని అన్నారు. భారతదేశం స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఉగ్రవాద ముప్పును ఎదుర్కొంటోందని,ఈ ఉగ్రవాద ప్రభావం గురించి అవగాహన కల్పించడం, ఉగ్రవాద చర్యల కారణంగా కోల్పోయిన ప్రాణాలను గౌరవించడం మరియు శాంతి,



సామరస్యం మరియు జాతీయ ఐక్యతను ప్రోత్సహించడం ఈ దినోత్సవం యొక్క లక్ష్యం అని అన్నారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ"జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవం మే 21న దేశవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారని,భారతదేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి రోజును జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా జరుపబడుతుందని తెలిపారు. తీవ్రవాద చర్యలు రూపుమాపి, దేశప్రజలు సహజీవనంతో మెలగాలన్నది ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అని,
తీవ్రవాదాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మే7న ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌కు మన భారత ఆర్మీఅర్థరాత్రే సూర్యుడిని చూపించారని,అగ్ని గోడలా భారత ఆర్మీ శత్రుదేశపు మిస్సైల్స్‌ను నేలమట్టం చేసిన విధానం మన భారతీయులందరికీ గర్వించదగ్గ క్షణాలని అన్నారు.
ఈ కార్యక్రమం లో డా భాస్కర్ డా సిరాజ్ డా నాగేంద్ర డా శ్రీవల్లి భాను విద్యార్థులు వైద్యులు పాల్గొన్నారు.

# యోగ పై అవగాహన కార్యక్రమం.

## జిల్లా కలెక్టర్ సన్మోహన్

**కాకినాడ జిల్లా ప్రతినిధిమే 21, (రిపబ్లిక్ న్యూస్)**
మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు నెల రోజుల పాటు యోగా మాసంగా పాటిస్తూ యోగా సాధనపై జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. బుధవారం కాకినాడ జిల్లా క్రీడా మైదానం ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి యోగ ఓరియంటేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ .. జిల్లా ఎస్పీ బిందు మాధవ్, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఆర్వో జె. వెంకట్రావు, జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మణరావు, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి బి.శ్రీనివాస్ కుమార్, వివిధ యోగా అసోసియేషన్ ప్రతినిధులు, ఇతర జిల్లా అధికారులతో కలిసి యోగాసనాలు సాధన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాలోని వివిధ అంశాలపై ప్రజలందరికీ అవగాహన కల్పిస్తామని తెలిపారు. యోగాంధ్ర-2025 థీమ్ తో





నెల రోజుల పాటు వివిధ ప్రాంతాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రముఖులు, మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు, ఇతర రంగాలకు చెందిన వ్యక్తులతో ప్రజలను యోగాకు సన్నద్ధం చేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని యోగాపై నెల రోజుల పాటు రాష్ట్ర నలుమూలలా అవగాహన కూడా కార్యక్రమాలు, యోగా దినోత్సవంలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రజలందరికీ యోగా పట్ల అవగాహన, ఆసక్తి కలిగించే ఉద్దేశంతో ఈ నెలరోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టి అవగాహన ర్యాలీలు, మారథాన్ పరుగు, రంగోలి, విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీల్ను నిర్వహించడం ద్వారా చిట్ట చివరి వ్యక్తి వరకు యోగా చేరేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండల, వార్డులలో జరిగే యోగా కార్యక్రమాలకు అసరమైన ట్రైనర్లను ఏర్పాటు చేసామన్నారు. మండల స్థాయిలో నిర్వహించే కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం చేయడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. జిల్లా దేవాలయ శాఖ పరిధిలోని అన్ని దేవాలయాల్లోనూ ఈ నెలరోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతాదని తెలిపారు .ఈ నెల రోజుల పాటు జరిగే యోగాఆంధ్ర 2025 కార్యక్రమం విజయవంతం చేసేలా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్య అధికారులు, వివిధ యోగ అసోసియేషన్ ప్రతినిధులు సభ్యులు, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు.

# ఫేక్ న్యూస్ ప్రచారంపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-ముమ్మడి లక్ష్మణ్ కు న్యాయం చేయాలి -జెసి ని కలిసిన కాకినాడ సీనియర్ జర్నలిస్టులు**
**-కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన, ధర్నా**






**కాకినాడ జిల్లా ప్రతినిధి మే )21,(రిపబ్లిక్ న్యూస్)**
జర్నలిజంలో 20 సంవత్సరాలు పైబడి ఉన్న ప్రజాశక్తి స్టాఫ్ రిపోర్టర్ ముమ్మిడి లక్ష్మణ్ పై పని కట్టుకొని అదే విధంగా సోషల్ మీడియా వివిధ రకాల మాధ్యమాలను వాడుతూ కొంతమంది విషప్రచారం చేస్తున్నారని, జర్నలిస్టుగా ఉన్నది ఉన్నట్టు రాస్తే ఇటువంటి ప్రచారాలు చేయడం ఎంతవరకు భావ్యమని కాకినాడ జిల్లా సీనియర్ జర్నలిస్టులు దుర్రాని, వాతాడ నవీన్ రాజ్, శివ నారాయణ రెడ్డి, కృష్ణంరాజు కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రెడ్డిపల్లి రాజేష్ కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ను బుధవారం కలిసి విన్నవించారు. పిఠాపురం నియోజకవర్గం ఎఫ్.కే పాలెంలో అక్రమ మట్టి తవ్వకాలకు సంబంధించి కథనాలు రాయడం వలన కొంతమంది అక్రమార్కులకు వాస్తవాలను రాయడంతో మట్టి మాఫియా కి సంబంధించిన వాళ్ళు ఫేస్ బుక్ ఇతర మాధ్యమాలను వాడుతూ అసభ్యకర పోస్టులను ప్రజాశక్తి స్టాఫ్ రిపోర్టర్ ముమ్మిడి లక్ష్మణ్ పై ప్రతిరోజు అదే పనిగా పెడుతున్నారని జెసికి తెలియజేశారు. జర్నలిస్టుల మనోభావాలు దెబ్బతినే విధంగా పోస్టులు పెడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. దీనిపై స్పందించిన జెసి రాహుల్ మీనా ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని, కొంతమందిని కూడా గుర్తించడం జరిగిందని త్వరలోనే అరెస్టు చేయడం జరుగుతుందని జెసి రాహుల్ మీనా హామీ ఇచ్చారు.
కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ పిలుపుమేరకు అధిక సంఖ్యలో జర్నలిస్టులు వర్షానికి సైతం లెక్కచేయకుండా కలెక్టరేట్ కార్యాలయం వద్దకు చేరుకొని వర్షంలో నిరసన, ధర్నాను చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు దుర్రాని, వాతాడ నవీన్ రాజ్, శివ నారాయణ రెడ్డి, కృష్ణంరాజు కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రెడ్డిపల్లి రాజేష్ లు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాసే జర్నలిస్టులపై ఇటువంటి ఫేక్ న్యూస్ లు ప్రచారం చేయడం తగదని, ఫేస్బుక్ ఇతర మాధ్యమాలలో అదేపనిగా విష ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జర్నలిస్టుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఇటువంటి పోస్టు పెట్టడం మంచి పద్ధతి కాదని అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యకు సంబంధించిన వారిని అరెస్టు చేయగలరని డిమాండ్ చేస్తున్నామన్నారు. 20 సంవత్సరాల పైబడి జర్నలిజంలో ఉన్న ముమ్మిడి లక్ష్మణ్ పై ఇటువంటి ఆరోపణలు గతంలో ఎప్పుడు రాలేదని, ప్రజాశక్తి ఉన్నత విలువలకు నిదర్శనంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వీధి గోపీనాథ్, మంగ వెంకట శివరామకృష్ణ, చైతన్య కృష్ణ, మేకల వెంకటరమణ, చిస్టీ, పుర్రె త్రినాద్, రాజు, దొరబాబు, వెంకట రమణ, మాధన్, ముమ్మిడి లక్ష్మణ్, దుళ్ళ శ్రీధర్, గణపతి, శ్రీధర్, రాజ్ కమల్, సత్య, రెడ్డి, వినయ్, శ్రీను, అడప సతీష్, ఫరక్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# మండల స్పెషల్ అధికారులు వారి బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలి

**ప్రతి వారం వెళ్ళి మండలాలకు వెళ్లి ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్షలు నిర్వహించాలి**

**ప్రతి నెలా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి హాజరు కావాలి -జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ప్రతినిధి మే 21 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు, మండల స్పెషల్ అధికారులు వారి బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని, ప్రతి వారం మండలాలకు వెళ్లి ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు.. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో మండల స్పెషల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు నెలల్లో ఎన్ని రోజులు మండలాలకు వెళ్లారు? త్రాగునీరు సమస్య ఉందా, పారిశుద్ధ్యం ఎలా ఉంది, పాజిటివ్ పర్సెప్షన్ ఎలా ఉంది, జిఎస్డబ్ల్యూఎస్ సర్వీసులు, హౌసింగ్ పరిస్థితి ఏంటి, ఉపాధి హామీ పనులు ఎలా జరుగుతున్నాయి, ఎక్కడైనా సమస్యలు గుర్తించారా అని మండల స్పెషల్ అధికారులను ప్రశ్నించారు..మండల స్పెషల్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రతి వారం మండలాలకు వెళ్లి అన్ని ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సమీక్ష చేయాలన్నారు..తాగునీరు, పారిశుధ్యం, హౌసింగ్, పాజిటివ్ పర్సెప్షన్,జిఎస్డబ్ల్యూఎస్ సర్వీసులు, తదితర అంశాలపై తప్పనిసరిగా సమీక్ష చేయాలన్నారు. ఎక్కడైనా నిర్దిష్ట సమస్య ఏమైనా ఉంటే వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మండల స్పెషల్ అధికారులను ఆదేశించారు.. ఏమైనా ఇంకా పెద్ద సమస్యలు ఉంటే తన దృష్టి కి కూడా తీసుకొని రావాలన్నారు.మండల స్పెషల్ అధికారిగా ఉన్నప్పటికీ గత 2 నెలల నుండి తనకు కేటాయించిన నందవరం మండలానికి వెళ్లి మండల పురోగతి పై సమీక్ష నిర్వహించలేదని నందవరం మండల స్పెషల్ అధికారి, పరిశ్రమల శాఖ ఇంచార్జి జిఎం ను సంజాయిషీ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు .వేదవతి నదికి



వరద వచ్చిన పరిస్థితుల్లో సంబంధిత మండలాల స్పెషల్ అధికారులు విజిట్ చేసి రెవెన్యూ అధికారులతో కలిసి పరిస్థితిని సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, మండల స్పెషల్ అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పత్తికొండ ఆర్డీఓ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ చాంబర్ లో ఫోటో పై వివాదం

**మండి పడ్డ టీడీపీ ఎమ్మెల్యేలు**



**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం అర్బన్ మే 21 :** జెడ్పి ఛాంబర్ లో జగన్ ఫోటో ఉండటం పై టిడిపి ఎమ్మెల్యేలు వివాదం చేశారు..ఇది ప్రభుత్వ కార్యాలయం జగన్ ఫోటో ఎట్లా పెడతారయ్యా జగన్ ఫోటో పెట్టడానికి ఉందా అని ఎమ్మెల్యేలు జడ్పీ సీఈఓ పై మండిపడ్డారు.. ఇది పర్సనల్ కార్యాలయమా. ఏమైనా..మాజీ సీఎం ఫోటో పెట్టొచ్చా తీయించు ఫస్ట్ అంటూ మాజీ సీఎం జగన్ ఫోటో తీయించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటో ఎక్కడ ఉండాలి. మీరు స్టోర్ రూమ్ పక్కన అలా ఎలా పెడతారు ఏం తమాషాలు చేస్తున్నారా చూసుకోరా మీరు.. ఇది ప్రభుత్వ కార్యాలయం అంటూ ఎమ్మెల్యేలు వెంటనే స్టోర్ రూమ్ పక్కన ఉన్న ముఖ్యమంత్ర నారా చంద్రబాబు నాయుడు ఫోటోను జడ్పీ ఛాంబర్ లో పెట్టించారు.. జగన్ ఫోటో పెట్టడానికి ఇది వైసీపీ కార్యాలయం కాదు . ప్రభుత్వ కార్యాలయం జగన్ ఫోటో పెట్టడానికి లేదన్నారు కావాలంటే వాళ్ళ ఇంట్లో పెట్టుకోమనండి వాళ్ళ ఆఫీసులో పెట్టుకోమనండి అంటూ టిడిపి ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్ర బాబు, దగ్గుబాటి వెంకట ప్రసాద్, ఎమ్ ఎస్ రాజు జెడ్పీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34 వర్ధంతిని ఘనంగా జరుపుకున్న కుప్పం కాంగ్రెస్ నాయకులు




**కుప్పం నియోజకవర్గం 21 మే 25 (రిపబ్లిక్ న్యూస్):**
కుప్పం కాంగ్రెస్ కార్యకర్తలు ఆధ్వర్యంలో, ఇన్చార్జి గోపి ఆధ్వర్యంలో ఘనంగా భారతదేశ మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ గారి 34 వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు, కుప్పం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జరిగిన ఈ వర్ధంతి సభ కుప్పం కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఆవుల గోపి గారి ఆధ్వర్యంలో జరుపబడింది, నాలుగు మండలాల అధ్యక్షులు మరియు మున్సిపల్ ఇంచార్జ్. ఎన్.నిజాం, కుప్పం మండలం ఇంచార్జ్ పి.మునస్వామి, గుడిపల్లి మండలం కృష్ణప్ప, రామకుప్పం మండలం ఇంచార్జ్ సుబ్రమణి, శాంతిపురం మండలం ఇంచార్జ్ నంజప్ప, మరియు ఇతర కమిటీ సభ్యులు మైనార్టీ సెల్, ఎస్సీ సెల్, ఓబీసీ సెల్, యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు!

# 40 లీటర్ల నాటు సారా స్వాదీనం..

**కర్నూలు, ప్రతినిధి మే 21(రిపబ్లిక్ న్యూస్)**
డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, కర్నూలు వారి ఆదేశముల మేరకు కర్నూల్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మరియు వారి సిబ్బంది కాల్వ గ్రామం లో వెహికల్ చెక్ నిర్వహిస్తుండగా, గుడుంబాయి తాండ కు చెందిన మాలవత్ ధను నాయక్ ను సిబ్బంది పట్టుకొనేందుకు ప్రయత్నించగా బైక్, సారాయి వదిలి పారిపోయినాడు. హీరో హొండా మోటార్ సైకిల్ మరియు 40 లీటర్ల నాటు సారాను స్వాదీనము చేసుకొని, సదరు పారిపోయిన మగ వ్యక్తి పై కేసును నమోదు చేశాము అని త్వరలోనే




పట్టుకుంటాము అని కర్నూల్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ కే.చంద్రహాస్ తెలిపారు. మరియొక్క కేసులో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ కే.చంద్రహాస్ మరియు సిబ్బంది కలిసి గుమ్మితం తాండ గ్రామం నందు ధాడులు జరుపగా చెందిన వార్తే వీరంజనేయ నాయక్ అను వ్యక్తి వద్ద 15 లీటర్ల నాటు సారాను స్వాదీనము చేసుకొని, సదరు వ్యక్తి ని అదుపులోకి తీసుకొని కేసును నమోదు చేసినట్టు కర్నూల్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ కే.చంద్రహాస్ తెలిపారు. ఈ దాడులలో కర్నూల్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ కె.నవీన్ బాబు మరియు కానిస్టేబుల్ సిబ్బంది మురహరి రాజు, మధు, రామలింగయ్య, ఈరన్న మరియు చంద్రపాల్ పాల్గొన్నారు అని తెలిపినారు.

# సైనిక సేవలకు రూ.10 లక్షల విరాళం

**వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి**



**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం మే 21 :**దేశ రక్షణ కోసం నిరంతరం ప్రాణాలను ఫణంగా పెట్టిసేవలందిస్తున్న భారత సైనికుల పట్ల కృతజ్ఞతగా ఆర్ ఐ టి ఛైర్‌పర్సన్ జొన్నలగడ్డ పద్మావతి పది లక్షలు రూపాయలు విరాళాన్ని భారత సైన్యానికి అందజేశారు.ముఖ్యంగా ఈ విరాళం ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత సైనికులు ప్రదర్శించిన సాహసానికి, త్యాగానికి గుర్తింపుగా అందించామన్నారు ఎస్ ఆర్ ఐ టి కళాశాల ఛైర్‌పర్సన్ జొన్నలగడ్డ పద్మావతి, వైస్ చైర్మన్ డాక్టర్ ఎం.రంజిత్ రెడ్డి కలిసి, ఈ విరాళాన్ని హైదరాబాద్‌లోని తెలంగాణ %డ% ఆంధ్ర సబ్ ఏరియాకు చెందిన ప్రముఖ సైనికాధికారులు బ్రిగేడియర్ నంజుందేశ్వర ఎన్.వి. కర్నల్ వి. సురేష్ గౌడ్ సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ..దేశ రక్షణ కోసం పనిచేసే ప్రతి సైనికుడికి మనం రుణపడి ఉంటాం. ఈ విరాళం మా కళాశాల తరఫున అర్పించిన ఒక చిన్న నివాళి మాత్రమే. విద్యాసంస్థలుగా మేము యువతలో దేశభక్తిని పెంపొందించాలి. మన విద్యార్థుల్లో జాతీయ స్పృహ కలిగించడమే మమ్మల్ని ముందుకు నడిపించే లక్ష్యం. ఇది కేవలం ఆర్థిక సహాయం కాదు.మనం భారత సైన్యానికి, వారి కుటుంబాలకి పక్కన నిలిచామనే భరోసా యువతలో దేశం పట్ల బాధ్యతను కలిగించడమే లక్ష్యమని తెలిపారు.

## ఇచ్చోడ బస్ స్టాండ్ లో మౌలిక సదుపాయాల కల్పించలి



**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మే 21 (రిపబ్లిక్ న్యూస్)**
ఇచ్చోడ మండల కేంద్రం లోని బస్ స్టాండ్ లో మౌలిక సదుపాయాలు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు ముఖ్యంగా మూత్రశాలలు లేకపోవడం మహిళలకు చాలా ఇబ్బందిగా ఉంది ఆర్ టీ సీ అధికారులు స్పందించి మూత్ర శాలలు నిర్మించాలని మహిళ ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు బస్ స్టాండ్ ముందర వర్షం నీరు నిలిచి బురద మరియు దోమలకు వృది చెందే అవకాశం ఉంది ఆర్ టీ సీ అధికారులు స్పందించి మూత్ర శాలలు బస్ స్టాండ్ ముందర సీ సీ రోడ్డు నిర్మించి ప్రయాణికులకు ఆటంకం లేకుండా చూడగలరు అని ప్రయాణికులు కోరుతున్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో సీజనల్ వ్యాధులు సక్రమించే అవకాశం ఉంది కావున ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా చూడాలని ప్రజలు వ్యక్తమ్ చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



భూమేశ్వర్( ఫైల్ ఫోటో )

**జగిత్యాల జిల్లా ప్రతినిధి ప్రతినిధి,మే 21( రిపబ్లిక్ న్యూస్ )**
తన భార్యను బస్సు ఎక్కించబోయే క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో చోటుచేసుకుంది. ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గా జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన వొడ్నాల భూమేశ్వర్ ధర్మారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నాడు. తన భార్య బిందు కరీంనగర్ లో టీటీసీ శిక్షణ పొందుతుంది. ప్రతి రోజు ధర్మపురి నుంచి బస్సు లో కరీంనగర్ వెళు తుంది, ఎప్పటి లాగే బుధవారం బిందు భర్త భూమేశ్వర్ తన బైకుపై భార్యను ధర్మపురి బస్టాండ్ వద్ద బస్సు ఎక్కిద్దామని బస్టాండుకు వెళ్లుచుండగా తమ ముందటి నుండే కరీంనగర్ బస్సు వెళుతుంటే, తన భార్యను బస్సు ఆపి ఎక్కిద్దామని బస్సు వెనకాల వెళుచుండగా ఉదయం సుమారుగా 7:10 ని. లకు ధర్మపురి శివారులోని భారత్ పెట్రోల్ బంక్ చేరుకోగానే వారికి జగిత్యాల నుంచి ఎదురుగా ధర్మపురి వస్తున్న టాటా ఏస్ వాహనం అకస్మాత్తుగా కుడివైపు పెట్రోల్ బంక్ వైపు తిప్పి వారి మోటార్ సైకిల్ నీ ఢీ కొట్టడంతో, భార్యాభర్తలిద్దరూ మోటార్ సైకిల్ నుండి కింద పడగా భూమేశ్వర్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. బిందు కుడి కాలుకు గాయమైంది. వారి బంధువులకు ఈ విషయం తెలవగా హుటాహుటిన వారిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో జగిత్యాల ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. భూమేష్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలపగా, మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని శ్రీ లక్ష్మీనరసింహ ఆసుపత్రికి తీసుకొని పోగా సుమారు 9:55 గంటలకు భూమేశ్వర్ మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. టాటా ఏస్ వాహనం నడిపిన డ్రైవర్ సల్లూరి రాజేష్ గా గుర్తించామని, రోడ్డు ప్రమాదంపై మృతుని భార్య వొడ్నాల బిందు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కుమార్ వెల్లడించారు.

## చిన్న చినుకు పడిన నిలిచిపోయే వర్షపు నీరు

### రోడ్లపైకి వచ్చిన మురుగుతో ప్రజల ఇబ్బందులు





**తాండూరు, 21 మే (రిపబ్లిక్ న్యూస్)**చిన్న చినుకు పడి చాలు తాండూరు పట్టణంలోనిపలు కాలనీలలో వరద నీరు నిండుకొని రోడ్లపైకి వచ్చి ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్న సంఘటన మళ్లీమళ్లీ తాండూర్ పట్టణంలో చోటు చేసుకుంటుంది.బుధవారం సాయంత్రం కురిసన వర్షంతో వరద నీరు రోడ్డుపైవచ్చి నిలిచాయి.వర్షం పడిన ప్రతిసారి శాంతినగర్, బసన్నకట్ట, మిత్ర నగర్, గణపతి దేవాలయ ఆదర్శనగర్ మార్గంలో వర్షపునీరు వరదలా ప్రవహిస్తోంది. దీంతో మార్గంలో ఆ ప్రాంతంలో ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆటోలు, బైకులు, ఇతర వాహనాలు రాకపోకలకు కు ఇబ్బంది ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా కాలనీలోని మురుగు కాలువలు నిండి మురుగు నీరు రోడ్లపైకి వస్తోంది. . రోడ్లపై నీరు నిలవడంతో స్థానిక కాలనీ వాసులు అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. ఇప్పుడు పరిస్థితి ఇలా ఉంటే రానున్న వర్షకాలంలో తీవ్ర ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు . కాలనీలో వర్షపు నీరు నిలవ ఉండకుండా చర్యలు అధికారులు వెంటనే పార్టీ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని పేర్కొంటున్నారు.

## ధర్మపురి నియోజకవర్గం లో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు


ధర్మపురిలో...


వెల్గటూర్ లో....

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 21( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అట్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. లక్ష్మణ్ కుమార్ దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనభట్ల దినేష్, నాయకులు జక్కు రవీందర్, చిలుముల లక్ష్మణ్, సంగ నర్సింహులు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
**వెల్గటూర్ లో....** వెల్గటూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండాటీ సందీప్ రెడ్డి, గంధ్ర శ్రీకాంత్ రావు, మేరుగు నరేష్ గౌడ్, ముచర్ల కొమురయ్య యాదవ్, బోరకుంట రాజయ్య, తాటికొండ వెంకట్రావు, మేరుగు మురళి, పర్వతి సాయి, కూస లక్ష్మణ్ యాదవ్, పూదరి రమేష్, సప్ప లింగయ్య, గుమ్ముల వెంకటేష్, గోపతి నరేష్, దావుల శశి, సింగతి శ్రీను, మన్నె సురేష్, బిదారి భూమయ్య, కుశనపెల్లి దుర్గయ్య, నేరెళ్ళ బుచ్చయ్య, రామిళ్ళ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న కాంగ్రెస్ నాయకుడు భాను పవర్

### చికిత్స కోసం దాతల సహాయం కోసం ఎదురుచూపులు





**తాండూరు 21 మే (రిపబ్లిక్ న్యూస్)**
తాండూర్ పట్టణంలోని మిత్ర నగంలో నివాసముంటున్న కాంగ్రెస్ నాయకుడు భాను పవర్ గత కొన్ని రోజుల నుంచి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఈయనకు 5 గురు కూతుర్లు. కుటుంబ జీవనం భాను పవర్ మీదనే ఆధారపడి ఉంటుంది అయితే ఇటీవల ఆయనకు క్యాన్సర్ రావడంతో ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురయ్యారు. కుటుంబ పోషణ కూడా అస్తవ్యస్తంగా మారింది. ఇప్పుడు ఆయన చికిత్సకు కూడా డబ్బులు లేకపోవడంతో ఇబ్బందికరంగా ఏర్పడిందని దాతలు తన చికిత్స కోసం ఆర్థిక సహాయం అందజేయాలని కుటుంబ సభ్యులు దాతలను వేడుకుంటున్నారు. సహాయం చేయవలసిన వారు ఫోన్ పే 9989903220 కు అందించి చికిత్సకు తోడ్పడగలరని ప్రార్థించారు.

## అమృత్ 2.0 పట్టణ అభివృద్ధిలో భాగ్యస్వామ్యం కండి.

### గొల్లచెరువు పై మొక్కలు నాటి సంరక్షించాలి

### తాండూరు మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి



**తాండూరు, 21 మే (రిపబ్లిక్ న్యూస్)**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినఅమృత్ 2.0 పట్టణ అభివృద్ధిలో భాగంగా పట్టణ వాసులకు ఆరోగ్య కరమైన వాతావరణాన్ని అందించేందుకు పట్టణంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అమృత్2.0 పథకంలో భాగ్యస్వామ్యం కావాలని తాండూరు మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి అమృత్ మిత్రలు సూచించారు.బుధవారం తాండూరు పట్టణం గొల్ల చెరువు కట్టపై అమృత్ 2.0 పథకంలో భాగంగా అమృత్మిత్రలతో అవగాహన సమావేశంను కమీషనర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి మాట్లాడుతూ అమృత్ 2.0 లో భాగంగా ప్రజలందరికి మంచినీరు అందించడంతో పాటు మొక్కలు నాటి, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ 2.0 పథకంలో భాగ్యస్వామ్యం అయి గొల్ల చెరువు కట్టపై మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అమృత్ మిత్రలకు కమిషనర్ సూచించారు . ఆ విధంగా పనిచేయాలని అన్నారు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈఈ మణిపాల్, మేనేజర్ నరేందర్ రెడ్డి, మెప్మా టీఎంసీ రాజేంద్ర ప్రసాద్, కోఆర్డినేటర్ విషాల, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు హబీబ్ లాల, మాజీ కౌన్సిలర్ రాము తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పై వెళ్తున్న ఉద్యోగికి వీడ్కోలు సన్మానం

### - ఆత్మీయంగా సన్మానించిన జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్. సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్



జగిత్యాల జిల్లా ప్రతినిధి,మే 21( రిపబ్లిక్ న్యూస్)
స్పెషల్ గ్రేడ్ మార్కెట్ కార్యదర్శి గా పదోన్నతి పై కామారెడ్డి జిల్లాకు బదిలీపై వెళుతున్న తన్నీరు రాజశేఖర్ ను జిల్లా మార్కెటింగ్ అధికారి డి.ప్రకాష్, సీనియర్ సిటిజన్స్, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ లు బుధవారం రాజశేఖర్ ను అభినందించి, జగిత్యాల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఘనంగా సన్మానించారు. తన్నీరు రాజశేఖర్ రైతులకు విశిష్ట సేవలు అందించారని జిల్లా మార్కెటింగ్ అధికారి డి. ప్రకాష్ అన్నారు సిటీజేన్స్,పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ మార్కెట్ లో రైతుల ధాన్యానికి మద్దతు ధర ఇప్పించి వారి అభిమానానికి రాజ శేఖర్ పాత్రుడయ్యాడని,అలాగే టీ ఎన్జీఓల జగిత్యాల యూనిట్ అధ్యక్షుని గా సేవలందించి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాజ శేఖర్ కృషి చేశారని కొనియాడారు. జిల్లా మార్కెట్ పెన్షనర్ల అధ్యక్షుడు గౌరిశెట్టి విశ్వనాథం మాట్లాడుతూ రాజ శేఖర్ వృత్తిపట్ల నిబద్ధత కలిగిన అధికారి అని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అసిస్టెంట్ సెక్రెటరీ పి.రమణ, రైస్ మిల్లర్ల నేతలు గోలి రమేష్, కొండ లక్ష్మణ్, బట్టు ప్రవీణ్, వివిధ మార్కెట్ ల సెక్రటరీలు ప్రశాంత్, వరలక్ష్మి, సురేందర్, ఇంద్రసేనా రెడ్డి, సాయిలు, చంద్రశేఖర్, మార్కెట్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ డెస్క్ పోర్టల్ దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయండి

### ఎంఎస్ఎంఈ ప్రోత్సాహకాల క్రింద 37 క్లెయిమ్స్ కు రూ.2.11 కోట్లు విడుదల

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి, మే 21 , రిపబ్లిక్ న్యూస్:-**
సూక్ష్మ పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రమోషన్ కమిటీ (%ణజూాజ%) సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, ఎల్డిఎం రవీందర్ కుమార్, నంది మిల్క్ మేనేజింగ్ డైరెక్టర్ రామలింగారెడ్డి, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజమహేంద్రనాథ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ సూక్ష్మ పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు సింగిల్ డెస్క్ పోర్టల్ లో వచ్చే దరఖాస్తులను నిర్ణీత కాలవ్యవధిలోగా అనుమతులు మంజూరు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు 124 దరఖాస్తులు రాగా అందులో 103 దరఖాస్తులకు అప్రూవ్ చేయడం జరిగిందని, ఇంకా పెండింగులో ఉన్న 21 దరఖాస్తులను కూడా ఆమోదం తెలిపేందుకు అవసరమైన పత్రాలను పొంది అనుమతులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ను కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమలకు అందజేయాల్సిన ప్రోత్సాహకాలకు సంబంధించి పెట్టుబడి సబ్సిడీ క్రింద 11 క్లెయిమ్స్ కు రూ.1.15 కోట్లు, పవర్ టారిఫ్ క్రింద 10 క్లెయిమ్స్ కు రూ.16.48 లక్షలు, వడ్డీ సబ్సిడీ క్రింద 14 క్లెయిమ్స్ కు రూ.79.54 లక్షలు మొత్తంగా 37 క్లెయిమ్స్ కు రూ.2.11 కోట్లు విడుదల చేసామని కలెక్టర్ తెలిపారు. పిఎం విశ్వకర్మకు సంబంధించి 66 దరఖాస్తుల లోటు పాట్లను పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పరిశ్రమల్లో ఉన్న సిబ్బందికి ఏదైనా అనుకోని ప్రమాదాలు జరిగితే భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొనేలా సిబ్బందికి అందరికీ అవగాహన కల్పించాలన్నారు.ఎస్సీ ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ రాష్ట్ర అధ్యక్షులు రాజమహేంద్రనాథ్ గారు మాట్లాడుతూ విశ్వకర్మ పథకంపై శిక్షణ పొందిన అభ్యర్థులకు లక్ష రూపాయలు అప్లై చేసుకున్న అభ్యర్థులకు సివిల్ ఆధారితంగా కాకుండా రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరారు. ప్రత్యేకించి ఎస్సీ ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు బ్యాంకుల నుండి సంపూర్ణ సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## కుల రక్కాసి ఖరాల నృత్యం చేస్తున్న విద్యానికేతన్ కళాశాల అనుమతిని రద్దుచేసి, కళాశాలని మూసివేయ్యాలి

### :"రిపబ్లిక్ పార్టీ అఫ్ ఇండియా (భీమారావు అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డాసరి చిన్నకేశవులు"




**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 21మే 2025 (రిపబ్లిక్ న్యూస్ ):**ఈరోజు తిరుపతి ప్రెస్ క్లబ్ నందు జరిగిన ప్రెస్ మీట్ లో మోహన్ బాబు కాలేజీ లో జేమ్స్ అనే విద్యార్థి పై జరిగిన దాడిని కండిస్తూ దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తు రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు మరియు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి చెన్నకేశవులు మీడియా తో చెప్పారు, మోహన్ బాబు మరియు మంచు విష్ణు మీద సుప్రీం కోర్ట్ లో మెండమస్ పిటిషన్ వేసినట్టు తెలిపారు, మొన్న నుండి జేమ్స్ ని కలవడానికి తాము చేస్తున్న ప్రయత్నలని పోలీస్ శాఖ అడ్డుకుంటునందున త్వరలో తిరుపతి వెస్ట్ డి. ఎస్. పి. ని కూడా అఫడవిట్లో చేర్చవున్నట్టు తెలిపారు, ఈ మీడియా సమావేశంలో తిరుపతి దళిత నాయకులు దాము , జయరాం, మేజురూ మాధవ్, ఉద్యోగ సంఘ నాయకులు రమణ, శ్రీనివాసరావు ,చంద్ర, వెంకటయ్య బాలకృష్ణ తదితరాలు పాల్గొన్నారు "

# 'అసుర హననం'..

## 'హరిహర వీరమల్లు' మూడో పాట ఆవిష్కరణ



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన లాంగ్ అవైటెడ్ చిత్రం 'హరిహర వీరమల్లు'. నిజ జీవిత యోధుడు వీరమల్లు జీవిత కథ ఆధారంగా దర్శకుడు క్రిష్ జాగర్లమూడి, సహా జ్యోతి కృష్ణ తెరకెక్కించిన ఈ చిత్రం కోసం, రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులు.. ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు విడుదలకు సిద్ధం అవుతుండగా మేకర్స్ సాలిడ్ ప్రమోషన్స్ ఆల్రెడీ స్టార్ట్ చేశారు. ఇప్పటికే రెండు పాటలు విశేషంగా ఆకట్టుకోగా తాజాగా మూడో పాట విడుదల చేశారు.అసుర హననం అంటూ సాగిన ఈ సాంగ్ అనుకున్నట్టుగానే మంచి పవర్ ఫుల్ గా ఉందని చెప్పాలి. కీరవాణి ఇచ్చిన ట్యూన్ సహా రాంబాబు గోసల సాహిత్యం స్టన్నింగ్‌గా ఉన్నాయని చెప్పవచ్చు. మొత్తం ప్లే బ్యాక్ సింగర్స్ తోనే పాడించిన, ఈ పాట వింటుంటే ఒళ్ళు నిక్కబొడుచుకుంటుంది. అంతే కాదు ఈ లిరికల్ వీడియోలో విజువల్స్ కూడా బాగున్నాయి. పవన్ పై పలు పోరాట సన్నివేశాల దృశ్యాలు ఒక్కొక్కటి గూస్ బంప్స్ తెప్పిస్తున్నాయి. మొత్తానికి రెండు సింపుల్ సాంగ్స్ తర్వాత మంచి పవర్ సాంగ్‌ని మేకర్స్ ఇపుడు విడుదల చేసారు. ఇక ఈ చిత్రం ఈ జూన్ 13న పాన్ ఇండియా భాషల్లో సినిమా విడుదల కాబోతుంది.






# మోహన్‌లాల్‌కు బర్త్‌డే కానుక

## కన్నప్ప నుంచి పోస్టర్ విడుదల

మలయాళంలో వరుసగా బ్లాక్ బస్టర్ హిట్లను అందుకుంటున్నారు సూపర్ స్టార్ మోహన్ లాల్. ఆయన నటిస్తున్న చిత్రాలన్నీ కూడా వరుసగా 200 కోట్ల వసూళ్లతో అదరగొడుతున్నాయి. ఇక త్వరలోనే మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' తో ఆడియన్స్ ముందుకు రానున్నారు మోహన్ లాల్. 'కన్నప్ప' నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్న సంగతి తెలిసిందే. క్యారెక్టర్ పోస్టర్‌లు, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. అయితే జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న ఈ చిత్రం నుంచి తజాగా అందరినీ ఆకట్టుకునే అప్డేట్‌ను వదిలారు. ఈ రోజు మోహన్ లాల్ పుట్టిన రోజు (మే 21) సందర్భంగా కన్నప్ప నుంచి గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు.ఈ వీడియోలో మోహన్ లాల్ స్క్రీన్ ప్రెజెన్స్, కనిపించిన తీరు అన్నీ అద్భుతంగా ఉన్నాయి. గూస్ బంప్స్ తెప్పించేలా ఈ గ్లింప్స్‌ను కట్ చేశారు. దీని బట్టి చూస్తే, కిరాత పాత్రలో మోహన్‌లాల్ ప్రెజెన్స్, యాక్టింగ్ అందరినీ ఆకట్టుకోవడం కాయం. ఈ చిత్రంతో మళ్లీ ఆడియెన్స్‌పై తన ముద్రను వేసేలా కనిపిస్తున్నారు. దైవిక శక్తితో ముడిపడి ఉన్న కిరాత అనే పాత్రను మోహన్‌లాల్ పోషించారు. ప్రస్తుతం విష్ణు మంచు, కన్నప్ప టీం ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉండగా, ఇప్పటికే యూఎస్ టూర్‌ను పూర్తి చేశారు.

# అనుష్క ఘాటీకి వరుస అవాంతరాలు

## విడుదల ప్లాన్ జూలైకి వాయిదా



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఘాటీ'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన ఈ మూవీలో తమిళ హీరో విక్రమ్ ప్రభు కీలక పాత్ర పోషిస్తుండగా. ఈ చిత్రాన్ని యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నాయి. ఇక ఇప్పటి వరకు అనుష్కను జేజమ్మ, దేవసేన వంటి పవర్ ఫుల్ రోల్స్ చూసినప్పటికి.. మొట్టమెదటి సారిగా ఆమెను వయలెంట్ రోల్‌లో చూపించే క్రెడిట్ క్రిష్ జాగర్లమూడికి దక్కింది. దీంతో అనుష్కని తెరపై ఎప్పుడు చూస్తామా.. అని అభిమానులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. అయితే తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్ పై..వార్తలు వినపడుతున్నాయి. మొదట ఏప్రిల్ 18న ఈ మూవీ రిలీజ్ చేయాలని దర్శక నిర్మాతలు ప్లాన్ చేసినప్పటికి, కొన్ని అనివార్య కారణాల వల్ల సినిమా విడుదల వాయిదా పడింది. ఇప్పుడు ఈ సినిమాను జూలై రెండో వారంలో తీసుకు రావాలని ప్లాన్ చేస్తున్నారట. కానీ జూన్‌లో రిలీజ్ డేట్స్ ఖాళీ లేవు. మొదటి వారం కమల్ హాసన్ 'థగ్ లైఫ్', రెండో వారం పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు', మూడో వారం ధనుష్ 'కుబేర', నాలుగో వారం విష్ణు మంచు 'కన్నప్ప' వంటి వరుస పాన్ ఇండియా సినిమాలు లైన్ లో ఉన్నాయి. జూలై మొదటి వారంలో విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' రిలీజ్ కు రెడీ అయింది. అంటే జూలై రెండవ వరం స్లాట్ ఖాళీగా ఉందన్నమాట. అందుకే అప్పుడు విడుదల చేయాలని ప్లాన్ చేశారట.

# అక్కర్లేని సలహాలు వినను: ఖుషీ కపూర్!

అతిలోక సుందరి శ్రీదేవి నటవారసురాలిగా పెద్ద కుమార్తె జాన్వీకపూర్ లెగసీని ముందుకు తీసుకువెళుతోంది. జాన్వీతో పాటు, ఇటీవల శ్రీదేవి చిన్న కుమార్తె ఖుషీ కపూర్ కూడా రేసులోకి వచ్చింది. ఖుషీ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటించింది. ది ఆర్చీస్ వెబ్ సిరీస్ తో ఆరంగేట్రం చేసిన ఖుషీ ఆ తర్వాత లవ్ యాపా, నాదానియాన్ లాంటి చిత్రాల్లో నటించింది. కానీ ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్లు అయ్యాయి. ది ఆర్చీస్ అంతగా మెప్పించలేదు. ఆ మూడింటిలో నటీనటుల ప్రదర్శనపైనా అంతగా ప్రశంసలు లేవు. అయితే తనపై వచ్చిన విమర్శలపై ఖుషీ కపూర్ తాజా ఇంటర్వ్యూలో స్పందించింది. విమర్శలు నిర్మాణాత్మకంగా ఉంటే వాటిని పట్టించుకుంటానని, ఒకవేళ అక్కర్లేని విమర్శలు చేస్తే దానిని పట్టించుకోవాల్సిన పని లేదని కూడా ఖుషీ కపూర్ అభిప్రాయపడింది. తన కెరీర్ ఎదుగుదలకు సహకరించే విమర్శలు కావాలని స్పష్టంగా చెప్పింది. కెరీర్ ప్రారంభంలో తనకు ఇవేవీ అర్థం కాలేదని, నెమ్మదిగా మూడు ప్రాజెక్టులు చేసాక ఇప్పుడు సమాధానమిచ్చే వయసు వచ్చిందని కూడా ఖుషీ చెప్పింది. ఇప్పుడు అన్నిటికీ ప్రతిస్పందించగలనని ఖుషీ అంది. నాకు ప్రతిదీ వినే అలవాటు ఉంది. ప్రతిదీ విని నేర్చుకుంటున్నాను.. మెరుగు పరుచుకుంటున్నాను.. అవసరం లేని కువిమర్శల్ని పట్టించుకోనని కూడా ఖుషీ తెలిపింది. నేను సినిమా సెట్ల చుట్టూ పెరిగినందున (నటన పట్ల) ప్రేమ మొదటి నుంచీ ఉంది... సౌకర్యం ఉంది... మనం ఎంపిక చేసుకునేవాటిపై నమ్మకంగా ఉంటాం. నేను మూడు సినిమాలు చేసినందున ఇప్పుడు ఎక్కువ స్వరం వినిపించగలనని భావిస్తున్నాను. నేను నా ఆలోచనలను కొంచెం ఎక్కువగా వ్యక్తపరచగలను.. అని చెప్పింది. జోయా అక్తర్ దర్శకత్వం వహించిన 'ది ఆర్చీస్' 2023 లో ఖుషీ కపూర్ బెట్టీ కూపర్ పాత్రతో అరంగేట్రం చేసింది. ఆ తర్వాత 2025 లో లవ్‌యాప - నాదానియన్ అనే రెండు చిత్రాలలో నటించింది. లవ్ యాపాలో అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ కథానాయకుడిగా నటించాడు. నాదానియన్ తో సైఫ్ ఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీఖాన్ కథానాయకుడిగా పరిచయం అయ్యాడు.



# ఓటీటీలోకి వచ్చేస్తున్న 'రానా నాయుడు 2'




ప్రముఖ నటులు విక్టరీ వెంకటేష్, రానా దగ్గుబాటి కలిసి నటించిన వెబ్ సిరీస్ 'రానా నాయుడు' మరోసారి ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. ఈ సిరీస్ రెండో సీజన్ జూన్ 13 నుంచి ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ప్రసారం కానుంది. మొదటి సీజన్ అనూహ్య విజయం సాధించడంతో, రెండో సీజన్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

2023లో నెట్‌ఫ్లిక్స్ ఇండియాలో విడుదలైన 'రానా నాయుడు' మొదటి సీజన్, వీక్షకుల నుంచి విశేష స్పందన అందుకుంది. ఈ సిరీస్ బ్రేక్‌అవుట్ హిట్‌గా నిలవడంతో, నిర్వాహకులు రెండో సీజన్‌ను మరింత ఉత్కంఠభరితంగా, ఆసక్తికరమైన కథాంశంతో తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. ప్రేక్షకులను ఆకట్టుకునేలా సరికొత్త హంగులతో సీజన్ 2 రూపుదిద్దుకుంది.

'రానా నాయుడు' సిరీస్ ను సుందర్ ఆరోన్, లోకోమోటివ్ గ్లోబల్ సంస్థలు దీనిని నిర్మించాయి. కరణ్ అన్షుమాన్‌తో పాటు సుపర్ణ్ ఎస్. వర్మ, అభయ్ చోప్రాలు దర్శకత్వ బాధ్యతలు పంచుకున్నారు.సీజన్ 2లో కూడా వెంకటేష్, రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో నటించగా వారితో పాటు అర్జున్ రాంపాల్, సుర్వీన్ చావ్లా, కృతి ఖర్బందా, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, డినో మోరియా వంటి ప్రముఖ తారాగణం కూడా ఈ సిరీస్‌లో భాగం అయ్యారు. ఈ స్టార్ కాస్టింగ్ తో రెండో సీజన్ మరింత ఆకర్షణీయంగా ఉండబోతోందని చిత్ర యూనిట్ వర్గాలు తెలిపాయి. వచ్చే ఏడాది జూన్‌లో నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఈ ఉత్కంఠభరిత సిరీస్ స్ట్రీమింగ్ కానుంది.

# పరభాషా నటుడికి తెలుగులో మంచి పాపులారిటీ



కరోనా కాలంలో థియేటర్లు లేకపోవడంతో తెలుగు ఆడియన్స్ భాషతో సంబంధం లేకుండా అన్ని భాషల సినిమాలనూ చూశారు. ఓటీటీ బాగా పుంజుకుంది కూడా అప్పుడే. ఆ టైమ్ లో అన్ని ఇండస్ట్రీల్లోకెల్లా ఎక్కువ లాభపడిన ఇండస్ట్రీ అంటే మలయాళ ఇండస్ట్రీనే. మాలీవుడ్ ఎంతో కాలంగా మంచి సినిమాలు తీస్తున్నప్పటికీ ఆ ఇండస్ట్రీకి దేశ వ్యాప్తంగా పేరొచ్చింది మాత్రం కరోనా పాండమిక్ తర్వాతే.మలయాళ సినిమాలు ఓటీటీలో మంచి ఆదరణ పొందిన నేపథ్యంలో అక్కడి హీరోలు కొందరికి వేరే భాషల్లో కూడా మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. అలా మలయాళ హీరోలకు కొందరికి తెలుగులో కూడా మంచి గుర్తింపు లభించింది. వారిలో ముందు చెప్పుకోవాల్సింది టొవినో థామస్. ఓటీటీ సినిమాలతోనే టొవినోకి ఇక్కడ కూడా మంచి ఫాలోయింగ్ వచ్చింది.2018, ఏఆర్‌ఎం సినిమాలకు థియేటర్లలో కూడా మంచి ఆదరణ రావడానికి టొవినోకి ఓటీటీ ద్వారా వచ్చిన ఫాలోయింగ్, క్రేజే కారణం. కానీ ఈ మధ్య టొవినో క్రేజ్, మార్కెట్ కాస్త తగ్గింది. సరిగ్గా ఆ టైమ్ లోనే బాసిల్ జోసెఫ్ రంగంలోకి దిగి తెలుగులో తిరుగులేని ఫాలోయింగ్ ను దక్కించుకున్నాడు. మలయాళ హీరోగా బాసిల్ జోసెఫ్ కు తెలుగులో నెక్ట్స్ లెవెల్ క్రేజే ఉంది.అతను నటించిన జయ జయ జయహే, నూనాక్కుళి, సూక్ష్మదర్శిని, గురువాయూర్ అంబలనదాయిల్, ప్రవిన్‌కుడు షాపు సినిమాలతో పాటూ రీసెంట్ గా వచ్చిన పొన్ మ్యాన్ బాసిల్ ఫాలోయింగ్ ను తెలుగులో మరింత పెంచింది. ఇప్పుడు తాజాగా బాసిల్ నటించిన మరణ మాస్ సినిమాతో మరోసారి ఆడియన్స్ ను ఇంప్రెస్ చేస్తున్నాడు. బాసిల్ చేస్తున్న సినిమాలు, తన నటన తెలుగు ఆడియన్స్ కు బాగా నచ్చుతున్నాయి.బాసిల్ సినిమా వస్తుందంటే తెలుగు ఆడియన్స్ ఎగబడి చూడ్డానికి రెడీ అయిపోతున్నారు. అతను చేశాడంటే సినిమాలో ఏదో మంచి కంటెంట్ ఉండే ఉంటుందని మనోళ్లు ఫిక్స్ అయిపోయారు. కేవలం కామెడీ పాత్రలే కాకుండా నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో కూడా బాసిల్ భలే ఒదిగిపోతున్నాడు. ఇప్పటివరకు తన నుంచి వచ్చిన ప్రతీ సినిమా ఆడియన్స్ ను ఆకట్టుకున్నదే. ఒక్కమాటలో చెప్పాలంటే బాసిల్ ను తెలుగు ఓటీటీలో ఎదిగిన మలయాళ హీరోగా చెప్పొచ్చు. బాసిల్ జోసెఫ్ మంచి యాక్టరే కాదు అతను డైరెక్టర్ గా ఇప్పటివరకు తన నుంచి మూడు సినిమాలు కూడా వచ్చాయి. మొత్తానికి మల్టీ టాలెంటెడ్ బాసిల్ సొంత భాషతో పాటూ వేరే భాషలో కూడా మంచి పాపులారిటీని సొంతం చేసుకోవడం విశేషం.

# డేంజర్‌లో 'శ్రీశైలం డ్యాం'

## 'శ్రీశైలం ప్రాజెక్టుపై నిర్లక్ష్యం ఎందుకు?'

శ్రీశైలం పైన నిర్లక్ష్యం ఎందుకు అని జాతీయ డ్యాం భద్రతా అథారిటీ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొండ గట్లు జరిపోతున్నాయని అంటున్న పట్టించు కోవడం లేదు అని అంటున్నారు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకున్నారని పరిశీలకులు చెబుతున్నారు. ఎంత తొందరగా ఈ పనులు చేపడితే డ్యామ్ సేఫ్టీ గా ఉంటుంది అని అంటున్నారు.

## 100 కోట్లు అవసరం అంటున్న నిపుణులు - ఆనకట్ట భద్రతకు నిధుల కొరత



కర్నూలు బ్యూరో, మే 20 (రిపబ్లిక్ న్యూస్): శ్రీశైలం ఆనకట్ట భద్రతకు నిధుల కొరత వెంటాడుతోంది. 15 సంవత్సరాల కిందట వరద పోటెత్తడంతో కట్ట దిగువభాగం, అప్రోచ్‌రోడ్డు కోతకు గురయ్యాయి. మరమ్మతులకు అవసరమైన నిధుల కేటాయింపుపై ప్రభుత్వాలు దృష్టిపెట్టకపోవడం శాపంగా మారాయి. సాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డ్రిప్ పథకం కింద పైసా రాలేదు. ఒకట్రెండు రోజుల్లో పరిశీలనకు సెంట్రల్ వాటర్ కమిషన్ ప్రతినిధులు వస్తున్నట్లు ఇంజినీర్లు పేర్కొంటున్నారు. వారిచ్చే నివేదికలతో అయినా ప్రభుత్వాల్లో కదలికొస్తేనే శ్రీశైలం జలాశయం భద్రతకు భరోసా లభిస్తుంది.

### కుడిగట్టు వైపు ఏప్రాన్‌కు వెళ్లే మార్గంలో కొట్టుకుపోయిన కొండ చరియలు

పనికొచ్చే పనులకు పైసా ఇవ్వలే :2009లో పోటెత్తిన వరదలకు శ్రీశైలం డ్యాం కుడివైపు కొండచరియలు, అప్రోచ్‌రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయాయి. ఆనకట్ట స్పిల్‌వే ఎదురుగా ఉన్న ఏప్రాన్ ముందు దృఢమైన బండపరుపు కొంతవరకు కొట్టుకుపోయింది. వీటిని పునరుద్ధరించాలని అప్పట్లోనే నిపుణులు సూచనలు చేసినా పట్టించుకోలేదు కుడిగట్టు కొండ చరియలకు (ఆనకట్టకు పక్కన) ఆనుకొని ఉన్న అప్రోచ్ రోడ్డు వరదలకు కొట్టుకుపోయింది. పునరుద్ధరణకు ఇంతవరకు చిల్లిగవ్వ విడుదల చేయలేదు. అప్రోచ్ రోడ్డు పునరుద్ధరణ జరిగితేనే మరమ్మతులకు అవసరమైన వస్తువులు, యంత్ర సామగ్రిని ఏప్రాన్ వద్దకు తీసుకెళ్లేందుకు ఆస్కారం ఉంటుంది.

### డ్రిప్ - ఉఫ్

దేశంలోని అన్ని డ్యాం భద్రత కోసం కేంద్ర జల వనరుల శాఖ 2020లో ఆనకట్టల పునరుద్ధరణ, మెరుగుదల ప్రాజెక్టు (డ్రిప్) పథకాన్ని అమలు చేసింది. శ్రీశైలం ఆనకట్టకు ఇచ్చేందుకు సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) ఆమోదం తెలిపింది.ప్రపంచ బ్యాంకు నిధులొస్తాయని 2020లో ఏపీ సర్కార్ స్టేట్ ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ కింద అకౌంట్ ఏర్పాటుకు సిద్ధమైంది.సీడబ్ల్యూసీ మాజీ ఛైర్మన్ ఏబీ పాండ్య ఆధ్వర్యంలో ఏర్పాటైన జాతీయ నిపుణుల కమిటీ ప్రతినిధులు 2021, 2022లో రెండుసార్లు శ్రీశైలం ఆనకట్టను సందర్శించి నివేదికలు సిద్ధం చేశారు. వాటి ప్రకారం ఆనకట్ట ఇంజినీర్లు ప్రతిపాదనలు సమర్పించారు. ఇంతవరకు డ్రిప్ నిధుల ఊసే లేకుండాపోయింది.

### రూ.100 కోట్లు అవసరం :

2009 వరదలకు తీవ్రస్థాయిలో దెబ్బతిన్న శ్రీశైలం ఆనకట్ట భద్రత, పునరుద్ధరణ కోసం రూ.100 కోట్లైనా అవసరమవుతుంది. కుడిగట్టు వైపు అప్రోచ్ రోడ్డు పునరుద్ధరణకే రూ.43.60 కోట్లు అవసరమని ఇంజినీర్లు మూడు సంవత్సరాల కిందటే ప్రతిపాదనలు సిద్ధం చేశారు.ఆనకట్ట దిగువన ఏప్రాన్ బలోపేతం, విస్తరణ కోసం మరో రూ.41.30 కోట్లు అవసరం అవుతాయని అంచనా వేశారు. స్పిల్‌వే రక్షణ, కుడి, ఎడమ వైపు కొండ చరియలను సరిచేయడానికి నిధులు అవసరమని కోరారు.

# ఉపాధి హామీ కూలీలకు కొలతల ప్రకారమే కూలి

## - కష్టపడి ఎంత పని చేసుకుంటే అంత ఎక్కువ కూలి పడుతుంది

## :-ఎన్.స్వాములు (ఎంజిఎన్ఆర్ఇజిఎస్- టి.ఏ)



**పాములపాడు మే 21 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామం దగ్గర జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంజిఎన్ఆర్ఇజిఎస్ టిఏ-ఎన్.స్వాములు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్-ఎన్.స్వాములు మాట్లాడుతూ కూలీలకు కొలతలు ప్రకారమే కూలి పడుతుందని, కష్టపడి ఎక్కువ పని చేసిన వారికి ఎక్కువ కూలి పడుతుందని అన్నారు. అనంతరం కే.సి.కెనాల్ లో ఆరు చోట్ల కూలీలు పనిచేస్తున్న ప్రదేశాలను మరియు మెటీల దగ్గర ఉన్న కూలీల మస్టర్లను పరిశీలించారు. పేదలు కూలీపనుల కోసం దరఖాస్తు చేసుకుంటే వారందరికీ పని కల్పిస్తామన్నారు. 15 రోజుల పనిచేసిన అనంతరము వారి అకౌంట్లో ప్రభుత్వ నుండి డబ్బులు వేయడం జరుగుతుందన్నారు. ఈ ఉపాధి హామీ పనులకు 14 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలను ఎవరు కూడా పనులకు తీసుకొని రాకూడదని, వారిని ప్రభుత్వ పాఠశాలకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ మేటీలు, కూలీలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహా కుంభాభిషేక మహోత్సవ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి.





**పాణ్యం,ప్రతినిధి, మే,21,ప్రజారిపబ్లిక్ న్యూస్,** మండలంలోని కొత్తూరు గ్రామం లో కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో చివరి రోజు మహాకుంభాభిషేక మహోత్సవ పూజ కార్యక్రమం ఈఓ రామకృష్ణఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం లో ముఖ్య అతిథులుగా పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొన్నారు, మరియు ఉమ్మడి జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డి ,మిలటరీ, సుబ్బారెడ్డి,టీడీపీ నాయకులు రమణ మూర్తి,పూజారులు, నారాయణ శర్మ, సురేష్ శర్మ, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తారు .

# వడ్లు అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు.






**అవుకు మే, 21 రిపబ్లిక్ న్యూస్** నకిలీ బిల్లులతో ధాన్యం అక్రమ రవాణా చేస్తున్న వ్యాపారి సాయిపై కేసు నమోదు చేసినట్లు సీఐ మంజునాథరెడ్డి తెలిపారు సాయి అనే వడ్ల వ్యాపారి బనగానపల్లె నియోజకవర్గం లో వడ్లు లోడ్ చేసుకుని లారీలో హైదరాబాద్, చెన్నై, మైసూర్ ప్రాంతాలకు తీసుకెళ్తుంటారు వడ్ల లారీ లోడ్ చేసుకొని 25 టన్నులుదటితే మార్కెట్ యార్డ్ కు బిల్ కట్టాల్సి ఉంటుంది అలా బిల్లు కట్టకుండా అడ్డదారిలో అక్రమంగా సంపాదించాలనే ఆశతో గుట్టు చప్పుడు కాకుండా కడప జిల్లా కమలాపురం మార్కెట్ యార్డ్ పేరు మీద దొంగ బిల్లులు సృష్టించి దొంగ సీల్ వేయించి వ్యాపారం చేస్తూ ఉన్నారు గత మూడు రోజుల క్రితం బేతంచెర్ల లో వడ్ల వ్యాపారస్తులకు సంబంధించిన లారీలను తనిఖీ చేయడంతో ఈ బాగోతం బట్టబయలైంది అధికారులు బిల్లును ఫోటో తీసి బనగానపల్లె మార్కెట్ యార్డ్ అధికారులకు సమాచారం అందించారు బనగానపల్లె మార్కెట్ యార్డ్ అధికారులు బిల్లును పరిశీలించిన ఎడల ఫేక్ బిల్ అని తేలింది ఆ బిల్లును మళ్ళీ జిల్లా అధికారులకు పంపి పరిశీలించిన ఎడల అక్కడ కూడా ఫేక్ బిల్ అని తేలడంతో బనగానపల్లె మార్కెట్ యార్డ్ కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి ఫిర్యాదు మేరకు సాయి అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి సమగ్ర విచారణ చేపట్టామన్నారు విచారణలో నకిలీ బిల్లుల ద్వారా ప్రభుత్వానికి లక్షల్లో నష్టం కలిగినట్లు ఎస్సై మంజునాథ రెడ్డి తెలిపారు

# యోగాను రోజువారి దినచర్యలో భాగస్వామ్యం చేసుకోండి

## యోగాంధ్ర కార్యక్రమాల్లో జిల్లా యంత్రాంగం, ప్రజలు విస్తృతంగా భాగస్వామ్యం కావాలి

## నంద్యాల ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్







**నంద్యాల ప్రతినిధి , మే, 21, రిపబ్లిక్ న్యూస్:-** ప్రతి ఒక్కరూ యోగాని నిత్యజీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని, ప్రభుత్వం నిర్దేశించిన యోగాంధ్ర కార్యక్రమాల్లో జిల్లా యంత్రాంగం, ప్రజలు విస్తృతంగా పాలు పంచుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో 11వ అంతర్జాతీయ యోగా దినమానోత్సవ ప్రారంభ వేడుక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్వో రాము నాయక్, జిల్లా అధికారులు, వివిధ యోగ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ యోగాను రోజువారి దినచర్యలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం చేసుకోవడం వల్ల శారీరికంగా, మానసికంగా, ఉల్లాసంగా, జీవితంలో ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా వుండేందుకు యోగ సాధన ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రధానమంత్రి యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీకి 2014లో ఇచ్చిన రెప్రజెంటేషన్ ఆధారంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. సుమారు ప్రపంచంలో 170 దేశాల్లో ఈ యోగ దినోత్సవం జరుపుకుంటున్నాం అంటే యోగ ఎంత ప్రాధాన్యత సంతరించుకోందో అర్థం చేసుకొని... ఆరోగ్యపరంగా జాగ్రత్తలను భారతదేశం అంతా చాటిచెప్పాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సూచనల మేరకు మే 21వ తేది నుండి జూన్ 21వ తేది వరకు నెల రోజుల పాటు యోగఆంధ్ర-2025 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా మొదటి వారంలో జిల్లా, మున్సిపల్, మండల, గ్రామ స్థాయిలో యోగలో తర్ఫీదు పొందిన వారిని రిసోర్స్ పర్సన్ గా తీర్చిదిద్ది వారి ద్వారా ఈ నెల 28వ తేది నుండి వారం రోజులు మండల, గ్రామ స్థాయిలో యోగ పై అవగాహన కల్పించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. జూన్ 21వ తేది అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి విశాఖపట్నంలో పాల్గొంటున్నారని ఈ కార్యక్రమంలో సుమారు 5 లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అంతర్జాతీయ యోగఆంధ్ర-2025 ప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. జిల్లాలో ఈ నెల రోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో ఆయుష్, వైద్య ఆరోగ్య, పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖ సిబ్బంది సహాయ సహకారాలు అందజేయాలన్నారు. యోగ సాధకులు కూడా యోగ గురువుల ద్వారా శిక్షణా పొందాలన్నారు. యోగాంధ్ర వెబ్ సైట్ లో అందరినీ నమోదు చేసేలా కృషి చేయాలని డిఆర్డిఏ, మెప్మా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా సంబంధిత అధికారులకు మున్సిపల్ ఏరియాలు, మండలాలు కేటాయించడం జరుగుతుందని, ప్రతి వార్డు నుండి ఇద్దరినీ, 4-5 వార్డుల నుంచి ఇద్దరికి శిక్షణ ఇవ్వాలని అందుకు తగిన షెడ్యూల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో 24 పర్యాటక కేంద్రాలు ఉన్నాయని, ప్రతి పర్యాటక కేంద్రం, దేవాలయాల వద్ద దగ్గర వెయ్యి మందితో యోగా చేయించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయ సంఘాల మహిళలు, మెప్మా మహిళలను కూడా భాగస్వామ్యం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. యోగ ప్రారంభ వేడుక కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ జిల్లా యంత్రాంగం తరఫున ధన్యవాదాలు తెలిపారు.జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ యోగా అనేది కేవలం ఒక వ్యాయామమే కాకుండా ప్రతి ఒక్కరికీ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం యోగఆంధ్ర-2025 కార్యకలాపాల్లో భాగంగా నెల రోజుల పాటు వివిధ కార్యక్రమాలను రూపొందించడం జరిగిందన్నారు. అనంతరం యోగా సాధకులు కార్యక్రమంలో పాల్గొన్న వారిచే యోగ చేయించారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ జిల్లా అధికారి డా.యశోధర, డీఈఓ జనార్దన్ రెడ్డి, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, డిఎస్డిఓ రాజు, ఆయుష్ డాక్టర్లు, వివిధ శాఖల అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు చేపట్టండి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి, మే 21, రిపబ్లిక్ న్యూస్:-** జిల్లాలో ఉన్న చిన్న నీటిపారుదల చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో రిపేర్స్, రెనోవేషన్, రెస్టోరేషన్ (ఆర్ఆర్ఆర్) స్కీమ్ పై మైనర్ ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ శివప్రసాద్ రెడ్డి, మైనర్ ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర ప్రసాద్, పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, భూగర్భ జల డిప్యూటీ డైరెక్టర్ రఘునాథ్, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ చిన్న నీటిపారుదల చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం 2005లో ఆర్ఆర్ఆర్ స్కీమ్ ను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అందుకు ముందుగా జిల్లాలో మరమ్మత్తు, పునరుద్ధరణ చేయాల్సిన ట్యాంకులను గుర్తించి ఎకరాకు లక్ష రూపాయలు మించకుండా ఖర్చు చేయాలన్నారు. జిల్లాలో ఉన్న 116 ఇరిగేషన్ చెరువులకు సంబంధించి 91 ట్యాంకుల మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు గుర్తించి ప్రతిపాదలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ స్కీమ్ ద్వారా రాష్ట్ర నిధుల నుండి 40 శాతం ఖర్చు చేస్తే 60 శాతం నిధులు కేంద్రం నుండి నిధులు మంజూరు అవుతాయన్నారు.




ప్రజా దిన పత్రిక రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం

9948814188,
9985876888

ప్రకటన

ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను. ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501

డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001

బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com